విషాద తిమ్మరుసు నాటకము

'నాట్య కవితా కళానిధి'

విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి, ఎం. ఏ.

ఆంధ్రశాఖాధ్యక్షుఁడు

వేంకటగిరిరాజకళాశాల

నెల్లూరు

1956

[వెల రెండు రూపాయలు

First Edition 1946
Second (Revised) Edition....1956

ప్రభాత. - నెల్లూరు.

అంకితము

సీ. అల్ల పాలావజ్ఝలాన్వయంబున నొక్క
యతి వరంబున నెవం డవతరించెఁ,
బాండితీగరిమ నుద్దండుఁడౌ నాగేశు
సన్నిధిం దరిచె శాస్త్రంబు లెవఁడు,
బావ గంగాధరున్ సేవించి యెవ్వాఁడు
నేరిచెన్ వేదాంతసార మెల్ల,
వాణి యెవ్వాని జిహ్వాన నిల్చి పలికించె
సంస్కృతాంధ్రాఖండసరసకవిత,
ఏవాని యాంగ్లభాషావైదుషిం గాంచి
తెల్లఁబోయిరి యల్ల తెల్లదొరలె,
ఏవాని మేధాప్రభావ మీక్షించి ధీ
మంతు లెందఱొ పదాక్రాంతులైరి,
గంగాప్రవాహంబుగాఁ దత్త్వ మనిశంబు
బోధించె యతులు నుప్పొంగ నెవఁడు,
వైద్యంబునం దంతవాఁడు లేనేలేఁ డ
టంచు విఖ్యాతి నార్జించె నెవఁడు,

తే. ఆతఁ డప్రతిమప్రతిభాభినుతుఁడు
భోగయోగాన్వితుఁడు నాగభూషణుండు
సారసారస్వతోపదేశకుఁడు నాదు
మేనమామకు నిది కృతిగా నొసర్తు.

తొలిపలుకు

ఆదినుండియు నాకు మోదాంతనాటకములను రచించుటయందును, అందు నటించుటయందును అభిరుచి మెండు. 1939 సం॥ వఱకు నట్లే జరిగెను. కొందఱు మిత్త్రుల ప్రోత్సాహమున 1939 సం॥లో "అనార్కలి" అను ఖేదాంతనాటకమును రచించి ప్రదర్శించినపుడు పెద్ద లగు ప్రేక్షకులు మిక్కిలి ప్రశంసించిరి.

నాట్యకళాకోవిదు లు కార్వేటిసంస్థానాధిపతులు నగు శ్రీ శ్రీ శ్రీ కుమార స్వామిరాజావారి యాహ్వానముపై వారి సంస్థానమందలి నాటకశాలయందు 1942 సం॥ జూన్ నెలలో మా "శ్రీకృష్ణనాట్యకళామండలి" తో మద్రచిత మోదాంతనాటకములతోపాటు "అనార్కలి" ని ప్రదర్శించినపుడు శ్రీ రాజా వారును ఈ ఖేదాంతనాటకమునే యతిమాత్రముగా నభినందించిరి. మోదాంత ముగా నా రచియించిన యప్పటి "శ్రీకృష్ణరాయవిజయము" ను ఈ "పిఘాచి తిమ్మరుసు"గా రూపొందించుటకు నన్నుఁ బ్రేరేఁచినది శ్రీరాజావారి నాఁటిప్రశంసయే.

1942 సం॥ జూన్ మాసాంతమునకే యీ నాటకమును రచించియుఁ, దత్పూర్వరచితనాటకములకుం బోలె దీనికిని ముద్రణావకాశము లభింపమిచేసి నాలుగు వత్సరము లూరకుండి, 1946 సం॥లో దీని నెట్లో ప్రకటింపఁ గలిగితిని. నాఁటినుండియు ఈ నాటకము ఆయానాటకసంఘములవారిచేఁ బలుతావులఁ బ్రదర్శింపఁబడి ప్రజల యాదరమునకుఁ బాత్ర మై, నేఁటికి ఆంధ్రవిశ్వకళాపరి షత్పాఠ్యగ్రంథనిర్ణాయకమండలివారి యామోదమున ద్వితీయముద్రణభాగ్యము నందఁ గలిగినది. ఇందుకు వారి కెంతయుఁ గృతజ్ఞుఁడను. ఈ రెండవ కూర్పునందుఁ గొన్ని మార్పులును జేర్పులును గావింపఁబడినవి.

చారిత్రికమగు నిందలి యితివృత్తమున కాధారములు :—

(1) రాయల కొలువునందలి "నన్నిజ్" అను పోర్చుగీసుచరిత్రకారుని వ్రాఁతలు.

(2) కుమారధూర్జటి "శ్రీకృష్ణరాయవిజయము".

(3) శ్రీ కొమర్రాజు వేంకటలక్ష్మణరావుగారి "హిందూదేశకథాసంగ్రహము — మహమ్మదీయయుగము".

(4) శ్రీ గురుజాడ శ్రీరామమూర్తిగారి "కవిజీవితములు".

(5) శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారి "తిమ్మరుసు".

ఔచిత్యపోషణమున కై నాటకీయముగా నాయొనర్చిన కల్పన లిందుఁ గొన్ని గలవు. అందు ముఖ్యమైనవి :—

(1) రాయల కుమారుని పేరు "తిరుమలరాయలు" అన్నది "రంగ రాయలు"గా మార్చుట.

(2) రాయలు తన యాఱేండ్ల కుమారునకే పట్టాభిషేకముఁ జేయ సంకల్పించుటకుఁ గారణములను గల్పించుట.

(3) రాయల కుమారుని మృతికిఁ గారకుఁడగు పాత్రను సృజించుట.

(4) అప్పాజియెడల రాయలకు అనుమాన మంకురించి బలపడుటకుఁ దగిన సంఘటనములను గల్పించుట.

(5) అప్పాజిపట్లఁ జూపిన యవినీతివలన రాయలకుఁ గళంకము గలుగ కుండఁ దగు సన్నివేశములను నిర్మించుట.

(6) గజపతికి రాయలకును వియ్యమును నెఱపి, శైవవైష్ణవమతసామ రస్యమును నెలకొల్పఁ జాలిన స్మార్తుని యద్వైతతత్త్వప్రభావమును బ్రకటించుట.

(7) నాయికానాయకుల యన్యోన్యానురాగమునకు రుక్మిణీ-కృష్ణుల యనురాగముతోడి సామ్యమును సూచించుట - మున్నగునవి.

అర్థవైశద్యమునకును, నటుల సౌకర్యమునకును అందందు గద్యపద్యము లలో విసంధి పాటించితిని.

పెక్కేండ్లుగ నాకుఁ గల నాటకరచనానటనానుభవములఁ బురస్కరించు కొని సేవా యాంధ్రరంగమున కనుకూలముగా నారచియించిన యీ నాటకము సహృదయులగు విమర్శకులయు, సమర్థులగు నటులయు ఆదరామోదములను బడయఁ గలుగు నని విశ్వసించుచున్నాను.

ఇట్లు
సుధీవిధేయుఁడు

నెల్లూరు
12 – 4 – 1956

దర్భా వేంకటకృష్ణమూర్తి.

హెచ్చరిక

ఈ నాటకమునందలి పాత్రలు

1.	కృష్ణదేవరాయలు	...	ఆంధ్రకర్ణాటాధీశ్వరుఁడు
2.	తిమ్మరసు	...	రాయల ప్రధానమంత్రి
3.	రంగరాయలు	...	రాయల కుమారుఁడు
4.	కామానాయకుఁడు	...	రాయల రాయబారి
5.	పేరిశాస్త్రి	...	జోస్యుఁడు
6.	రామావధానులు	...	పండితుఁడు
7.	భద్రుఁడు	...	రాయల చారుఁడు
8.	ప్రతాపరుద్రగజపతి	...	ఉత్కలదేశాధీశ్వరుఁడు
9.	వీరభద్రగజపతి	...	ప్రతాపరుద్రుని కుమారుఁడు
10.	ఈశ్వరభట్టు	...	ప్రతాపరుద్రుని మంత్రి
11.	మురహరుఁడు	...	వీరభద్రుని అంతరంగమిత్త్రుఁడు
12.	భటుఁడు		
13.	అన్నపూర్ణ	...	ప్రతాపరుద్రుని పుత్త్రిక
14.	మాధురి	...	అన్నపూర్ణ ప్రాణసఖి
15.	చండిక	...	వీరభద్రుని దాసి

శ్రీ శారదాగురుభ్యో నమః

విషాద తిమ్మరుసు నాటకము

1 వ. రంగము — విద్యానగర రాజవీధి

[ప్రవేశము - కామానాయకుఁడు
ఆంధ్రవిజయ పతాకాధారు లగు కొందఱు భటులతో

(1) గేయము

జై శుభాన్విత భాగ్యోపేతా। జై తేజోయుత జై మాతా
జై సదా, జై సదా, జై సదా జై, భువనఖ్యాతా
జై జై ఆంధ్రమాతా జై
అనాదిభూతా వీరమాతా। ఆంధ్రమాతా జై జై జై
కృష్ణాగౌతమితుంగభద్రా। పినాకినీప్రియమాతా జై
జై జై మాతా నమో నమస్తే। జై జై ఆంధ్రమాతా జై
జై సదా, జై సదా, జై సదా జై, భువనఖ్యాతా
జై జై ఆంధ్రమాతా జై

తే. గాండీవికి నాఁడు నారాయణుండువోలె
అవతరించెను నేఁడు తిమ్మరుసుమంత్రి
రక్షకుండుగ శ్రీకృష్ణరాయమణికి
అభ్యుదయ మొందుఁ గాత మా యాంధ్రమాత!

(2) గేయము

అనంతకీర్తీ పావనమూర్తీ। ఆంధ్రజ్యోతీ జై జై జై
వైరిజయస్తి దివ్యజ్యోతీ। జై చిజ్జ్యోతీ జై జై జై

జై నమస్తే నమో నమస్తే! ఆంధ్రజ్యోతీ జై జై జై
జై సదా, జై సదా, జై సదా జై. అమరజ్యోతీ
జై జై జై పరంజ్యోతీ.

జై శ్రీ తిమ్మరుసుమహామంత్రిశేఖరులకు జై !
జై శ్రీ కృష్ణదేవరాయసార్వభౌములకు జై !

[నిష్క్రమింతురు]

---

2 వ. రంగము — రాయల సభామండపము

[తిమ్మరుసుమంత్రియు కామానాయకుఁడును గూర్చుండియుందురు.]

భటుఁడు — (వేత్రహస్తుఁడై ప్రవేశించి) శ్రీమన్మహారాజాధిరాజ, వీరప్రతాప, రాజపరమేశ్వర, అష్టదిగ్గజమనోభయంకర, సాహితీసమరాంగణసార్వభౌమ, ఆంధ్రభోజేంద్ర, శ్రీ శ్రీ శ్రీ కృష్ణదేవరాయసార్వభౌమా (అని నిష్క్రమించును)

(తిమ్మరుసు కామానాయకుఁడును లేచి నిలువఁబడుదురు.)

రాయలు — (భటుని వెంటఁ బ్రవేశించి, తిమ్మరుసుదిక్కు మొగమై) అప్పాజీకి అభివందనములు !

తిమ్మ — విజయీభవ !

కృష్ణ — (సింహాసన మధిష్ఠించి) అప్పాజీ! నేఁటి వార్తావిశేషము లేమి ?

తిమ్మ — (లేచి) వత్సా! ఉత్కలదేశాధీశ్వరుండగు ప్రతాపరుద్రగజపతి ఉదయగిరి కొండవీడు మున్నగు దుర్గములను మరల నాక్రమించుకొన నెంచి, పాత్రుల సాయము చాల దని కాఁబోలు, బిజపూర్ గోల్కొండ సుల్తానులతో సంధిప్రయత్నములు సల్పుచున్నాఁడఁట! (కూర్చుండును)

కామా — (లేచి) సమరసన్నాహములు గూడఁ జురుకుగా జరుగుచున్న వఁట!

కృష్ణ — (కోపముతో) ఏమీ గజపతి యున్మత్తత! మొన్న మొన్ననే ఆంధ్రుల పరాక్రమమును జవిచూచియు నింతలోనే విస్మరించెనుగా! సుల్తానులతో సంధియా ?

ఉ. మానము నేటఁ గల్పికొని, మాన్యులలోఁ దలవంపు గాఁగ, సు
ల్తానుల నాశ్రయించునె గులాముపిధాన సలా మొనర్చుచున్?
ఛీ! నృపలోక మెల్లఁ బ్రహసింపదె తన్నిఁక? వారి సంధిసం
ధానము, ఆంధ్రరాయల విధానము నేఁడె జగం బెఱుంగదే!

ఈ దుస్తంత్రమునకుఁ దగిన ఫలము త్వరలోనే యాతఁ డనుభవించుఁ గాక! అప్పాజీ! ఉత్కళదేశవిజయయాత్రకై నేఁడే సమరసన్నాహములు......

తిమ్మ— (లేచి) ఒక్కమనవి.

కృష్ణ— ఏ మది?

తిమ్మ— ఇప్పట్టున మనము గజపతికడ కొకమాఱు రాయబారి నంపుట యుత్తమ పద్ధతి.

కృష్ణ— మీ కిదేమి భ్రాంతి యప్పాజీ! అంతటి నైచ్యమునకుఁ బాల్పడిన యాగజపతి యింకను రాయబారములకు మెత్తవడు ననియేనా మీ యూహ? ఏనాఁటినుండియో ఆంధ్రదేశమును గబళింపఁ జూచుచున్న గజపతి యేమి! రాయబారములకు లొంగుట యేమి! అదియునుగాక,

ఉ. ఆలములో నరాతినివహంబును డీకొని, నేలఁ బెట్టియుం
గాలను రాచి, మేను కడికండ లొనర్చినఁ గాక, రాయబా
రాలను సామవాక్యములను రాజ్యము లబ్బునె? యింకఁ బోరికిన్
జాలనివార మంచల విశాంపతు లెల్లరు గేలి సేయరే?

తిమ్మ— అది సత్యమే. కాని, రణధర్మానుష్ఠానమున మన మేల లోపము చేయవలయును? ఈవఱకే సుల్తానుల బలమంతయు సన్నగిల్లినది. గజపతియు నయ్యది యెఱుంగకపోలేదు. కావున సామమునకు లొంగినను లొంగవచ్చును.

ఉ. సామముచేత సంధియె పొసంగనినాఁ డిఁక వైరితోడ సం
గ్రామవిధానమే కలదు గా మఱి! సాహస మేల యింతలోఁ?
దామరసాక్షు హస్తినకు ధర్మజుఁ డెందుల కంపెనో, యతం
డేమిటి కేఁగెనో యెఱుఁగవే? అదియే కద రాజనీతి యయా!

కృష్ణ— (తల పంకించి) మంచిది. అప్పాజీమాటకు రాయ లెన్నఁడు బద్ధుఁడు గాఁడే? (కామానాయకునిదిక్కు మొగం బై) కామానాయకా!

కామా— చిత్తము ప్రభూ ! ఆజ్ఞ.

కృష్ణ— నీవు కటకమునకు గజపతికడకు రాయబారిగాఁ బోయి, అతనితో మా మాటలుగా నిట్లు తెలుపుము.

ఉ. ఆంధ్రనృసింహరాయల జయార్భటి కోడి, యశంబు వీడి, గ
ర్వాంధుల లాటజాతుల సహాయతఁ గోరుదె దంతిభూప! నీ
బంధుర రాజ్యమున్ ప్రజలు బంధులు మిత్త్రులు పెంపుఁ జెందఁగా
సంధి యొనర్చెదో, రణమె సల్పెదొ, మాకు నెఱుంగఁ
జెప్పుమా!

మఱియు, నప్పటికి నీకుం దోఁచిన తెఱంగునఁ బ్రసంగించియు, గజపతి యొద్దనుండి శీఘ్రముగ సమాధానముఁ గొని రమ్ము.

కామా— ప్రభువుల యాజ్ఞ. (నమస్కరించి, వెడలును)

కృష్ణ— (లేచి) అప్పాజీ! గజపతి సంధి కెట్లును ఒడంబడఁడు. కావున సమర సన్నాహము లతిశీఘ్రముగా నొనర్పుఁడు.

తిమ్మ— ఆలాగే.

[నిష్క్రమింతురు].

---

3 వ. రంగము — తిమ్మరుసు మందిరము

[తిమ్మరుసు ఆలోచించుచుఁ బచారు చేయుచుండును]

కామానాయకుఁడు— (ప్రవేశించి, తిమ్మరుసునకు నమస్కరించి) మంత్రిశేఖరులు నన్నుఁ బిలిపించిన కారణ మేమో?

తిమ్మ— మఱేమియు లేదు. ఈ రాయబారపుఁగార్యముతోపాటు నీవు మఱొక చిన్నపని గూడఁ జేయవలసియున్నది. అది యెట్లు సాధింపఁగలవో యని యోజించుచున్నాను.

కామా— తమ సెల వైనచో నెట్టి కార్యము నైనను సాధింప సంసిద్ధుఁడనే. సంకోచింపక సెల విండు.

తిమ్మ—(నవ్వుచు భుజముఁ దట్టి) నీ సామర్థ్యము నే నెఱుంగనా? అందుకే కదా నిన్ను రావించినది. చూడుము, గజపతి పుత్రిక అన్నపూర్ణ మన రాయల రూపాతిశయమును కర్ణాకర్ణిగా విని, యాతనియం దనురక్తురా లైనట్లు చారులమూలమున వినియున్నాను. నీ వెట్లును అచ్చోటికిఁ బోవుచున్నావు గావున, రాయబారపుఁగార్య మైనవెనుక నేలాగో యవకాశమును గల్పించుకొని, రాయలయందు ఆమె హృదయము దృఢబద్ధ మగునట్లు కావింపుము. మన కళింగదేశవిజయయాత్ర కిది యెంతయు శుభోదయముగాఁ బరిణమింపఁ గలదు.

కామా—చిత్తము. అట్లనే చేసెదను.

తిమ్మ—ఇది యంత సులభమైన పని గాదు సుమా! ఎట్లు సాధించెదవో!

కామా—ఇంతగాఁ జెప్పవలయునా స్వామీ! తమ యాశీర్వాదప్రభావమే నాచే ఈ కార్యమును సాధింపఁజేయఁ గలదు. ఇంక నాకు సెల వొసంగుఁడు.

తిమ్మ—క్షేమానఁ బోయి, లాభాన రమ్ము!

కామా—(నమస్కరించి, నిష్క్రమించును)

తిమ్మ—నే నపు డంపిన భద్రుఁడు అన్నపూర్ణ చిత్తవృత్తినిఁ బరీక్షించి యీపాటికి రావలసినవాఁడే! ఏల యింత యాలస్యము గావించుచున్నాఁడో!

(ప్రవేశము — భద్రుఁడు)

భద్రు—జయము జయము తిమ్మరుసుమహామంత్రిశేఖరులకు! (నమస్కరించును)

తిమ్మ—(ఆత్రములో) భద్రా! ఫలించినదా కార్యము?

భద్రు—(నవ్వుచు) తాము సంకల్పించుటయుఁ గార్యము ఫలింపకుండుటయునా?

తిమ్మ—(సంతోషముతో) ఎట్లు సాధించితివి?

భద్రు—దేవా! అవధరింపుఁడు. నాఁ డట్లు తమయొద్ద సెలవు గైకొని పోయి, బిచ్చగానివేషముతోఁ గళింగరాజోద్యానపరిసరంబుల ఆ రాజకుమారి సఖితో విహరించుసమయమున మన రాయలవారి బలపరాక్రమసౌందర్యాదులను వర్ణించుపాటఁ బాడుకొనుచుఁ బోవుచుంటిని.

తిమ్మ—(ఆత్రములో) మఱి యెవ్వరును ఆ పాట వినలేదు గద!

భద్రు—అంత వెఱ్ఱివాఁడనా స్వామీ! నా రిరువురు దప్ప మ ఱెవ్వరును లేని సమయముఁ జూచియే పాడితిని.

తిమ్మ—తరువాత?

భద్రు— [illegible] నా రాజకుమారి [illegible], తన యూట [illegible], సఖుల [illegible], [illegible] పిన్నది.

తిమ్మ— [illegible] ? [illegible] ?

భద్రు— [illegible] విశేషమే జరిగినది.

తిమ్మ— ఏ మది ?

భద్రు— ఆమెకు [illegible]నట్లుగా నాయొద్ద నుంచుకొన్న రాయలవారి చిత్రపటమును గాంచి, దాని వెల యెంత యని నన్నడిగినది.

తిమ్మ— తరువాత ?

భద్రు— ఇట్టి పటములకు వెల గట్టలే మనియు, వలసినచోఁ దమయొద్దనే యుండనిందనియుఁ జెప్పి, యామె కా చిత్రపటము నొసంగితిని.

తిమ్మ— అటుపిమ్మట ?

భద్రు— దానినిఁ దిలకించునప్పుడు ఆమె ముఖము పున్నమచందమామవలెఁ గళకళలాడినది. వెంటనే నన్ను సత్కరించి పంపివేసినది.

తిమ్మ— సెబాస్ ! భద్రా ! సెబాస్ ! నిజముగా నీవు సార్థకనామధేయుఁడ వోయీ ! ఇదిగో యీ రత్నాంగుళీయకమును బహుమానముగాఁ గైకొనుము. (అని వ్రేలినుండి తీసి యిచ్చును)

భద్రు— (వినయముతోఁ గైకొని) మహాభాగ్యము ! ఇంక నాకు సెలవా ?

తిమ్మ— పోయి రమ్ము.

భద్రు— (నమస్కరించి వెడలిపోవును.)

తిమ్మ— సరే. నా పన్నుగడ ఫలించినట్లే. ఇంక రాయబారపుఁగార్య మెట్లు పరిణమించునో చూడవలయును. ఎట్లు పరిణమించునో యన నేల ?

ఉ. తా నొకవేళ సంధికిఁ బ్రతాపుఁడు సమ్మతిఁ జూపుఁగాక, త
త్సూనుఁడు వీరభద్రుఁ డతిదుర్మదుఁ డయ్యది సాగనిచ్చునే ?
దీనికి నెల్లఁ దత్సుతయె దీటగు సాధన మెల్లభంగి, న
ద్దానికిఁ జేయఁగాఁ దగు విధానము సర్వము నిర్వహించెదన్.

(నిష్క్రమించును)

4 వ. రంగము — గజపతి సభామండపము

[గజపతి, కుమారుఁడు వీరభద్రుఁడు, మంత్రి ఈశ్వరభట్టు గూర్చుండి యుందురు.]

గజ— అమాత్యశేఖరా! సమరసన్నాహము లన్నియుఁ బూర్తియైనవి కదా!

ఈశ్వ— చిత్తము, చాలవఱకు అయినవి.

గజ— ఈమాఱు మనకు సుల్తానుల సాయము గూడ సమకూరుటచే మన యావచ్ఛక్తిని వినియోగించి, కోలుపోయిన దుర్గములనే కాక యావదాంధ్రదేశమును మరల వశపఱచుకొనవలయుం జుండీ!

ఈశ్వ— మనము సుల్తానుల సాయము నపేక్షించినను వారీవఱకే రాయలకు లొంగియుండుటచే మనకు సమయమునకుఁ దగినంత సాయమును జేయ జంకుదురేమో!

వీర— ఎవరి సాయము మన కేల? అవక్రపరాక్రమోపేతులగు గజపతుల పేరు విన్నంతనే రాయలు కాదు గదా, అతని యబ్బ యైనను గజగజ వణంక వలసినదే.

ఉ. చించెద వైరిరాడ్బలముఁ జేవ దలిర్పఁగ; నెత్తుటేఱు పా
ఱించెద భండనక్షితిని; రేఁగెడు రాయల గర్వ మెల్లఁ దూ
లించెదఁ; గోర్కె దీరఁ బెకలించెదఁ దిమ్మరుసయ్యగుండియల్;
నించెద దిక్కులన్ యశము; లేరనిపించెద నెందు మత్సముల్.

గజ— వత్సా! తొందరపడకుము. ఈశ్వరభట్టారకు లన్నమాట యథార్థమే. అదిగాక, అగ్నికి వాయువు తోడైనట్లు ఆ రాయలకు మహామేధావి యగు తిమ్మరుసుమంత్రి యండగా నున్నాఁడు. అతని బుద్ధివైభవము ప్రతాపమును గొండవీటియుద్ధమున మన కందఱకును దెలిసినవే కదా! ఆ మహామంత్రియే లేకున్న, నాఁడు రాయల కా దుర్గము వశ మైయుండెడిదా?

వీర— తండ్రీ! మీరె శాత్రవుని మెచ్చుకొన నారంభించినపుడు నే నింకే మనఁగలను?

ఈశ్వ— రాజకుమారా! మనలో మనము మేల్‌గీళ్ళ నారయుటలోఁ దప్పేమి యున్నది? మఱియు నెంత గర్భశత్రువునం దైనను గుణలేశ మున్నచో మెచ్చుకొనుట గుణజ్ఞులకు సహజమే కదా!

వీర— ఆహా యేమి యీ గుణజ్ఞత ! ఇది సామాన్యమైనదా ? బిరుదులు బూటకములు !

ఈశ్వ— నేఁడో రేపో రాయలు మన యెదుటఁ బాదాక్రాంతు లగుదురని నమ్ముచున్నాను.

గజ— దిగ్గజయోధ్ముఁడగు రాయలు తేమి ? రాయబారి వచ్చుట యేమి ?

ఈశ్వ— అట్లు గాదు. రణధర్మమర్మకోవిదులగు మన మహాఘనవీరముఖ్యులుండఁగ అన్యథా జరుగ నేరదు.

వీర— అటులే జరిగిన, వారి ధీరత్వమును వారే చెప్పుకొనుచున్నట్లగుదురు.

భటుడు— [ప్రవేశించి నమస్కరించి] ప్రభూ ! రాయలవారిచేఁ బంపఁబడిన రాయబారి యొకఁడు వచ్చి దేవర దర్శనార్థము వెలుపల వేచియున్నాఁడు.

గజ— లోనికిఁ బ్రవేశపెట్టుము.

భటు— చిత్తము. [నిష్క్రమించును]

గజ— భట్టారకా ! మీరు లెస్సగా నూహించితిరి.

వీర— ఇప్పుడు తెలిసెఁ గదా వారు ధీరులో భీరులో ? లేకున్న రాయబారము పంపుట యేమి ? రాయబార మంపుట యేమి ?

గజ— వత్సా ! తొందర యేల ? ఆ దట్టి సందేశమును విని నిశ్చయింతము.

[ప్రవేశము — కామానాయకుఁడు]

కామా— (వినయముతో) శ్రీ గజపతిమహారాజులకు నమస్కారములు.

ఈశ్వ— (ఆసనమును జూపును)

కామా— (కూర్చుండును)

గజ— ఓయీ ! నీ పే రేమి ? నీవచ్చిన కార్య మెయ్యది ?

కామా— నన్నుఁ గామానాయకుఁ డందురు. రాయలవారి రాయబారినిగా వచ్చితిని. (లేచి) మహారాజా ! అవధరింపుఁడు. ఇది శ్రీకృష్ణదేవరాయలు సార్వభౌముల సందేశము.

ఉ. ఆంధ్రనృసింహరాయల జయార్భటి కోడి, యశంబు వీడి, గ
ర్వాంధుల లాతిజాతుల సహాయతఁ గోరఁదగునె దంటిభూప ! సీ
బంధురరాజ్యమున్ బ్రజలు బంధులు మిత్త్రులు పెంపుఁ జెందఁగా
సంధి యొనర్చెదో, రణమె సల్పెదొ, మాను నేలుటగఁ
జెప్పుమా !

వీర—(పండ్లు పటపట గొఱుకుచుఁ గోప సూచన యొనర్చును)

గజ—(కోపముతో) ఏమీ మీ రాయల యౌద్ధత్యము! జయాపజయములు దైవా ధీనములు అని యెంచక యొకసారివిజయమునకే తానే లోకమున శూరా గ్రేసరుండ నని విఱ్ఱవీఁగఁ జొచ్చెనుగా! మంచిది. మా మాటలుగా మీ రాయల కిట్లు తెల్పుము

ఉ. భండనభూమి నిల్చి, రిపువర్గము గెల్చి, యశంబుఁ గాంచుటో!
నిండు మగంటిమిన్ నెఱపి, నిర్జరలోకసుఖంబు నందుటో!
ఉండును రెండు క్షాత్త్రతేజమున కొండు విధం బిఁక? ఈ ప్రతాపరు
ద్రుం డిఁక నేమిగాఁ దలఁచితో! కనవయ్యెడు నేఁడె భూవరా!

వీర—(తనలో) సెబాస్! తగిన సమాధాన మిచ్చినారు మా తండ్రి.

రామ—ప్రభువుల యాజ్ఞ. కాని, మహారాజా! శాంతియుతముగాఁ జరుగఁ దగు కార్యమునకై యసంఖ్యాకుల ప్రాణములు బలి యొసంగుట రాజునకుఁ గాని సామ్రాజ్యమునకుఁ గాని యంత క్షేమము గాదేమో! అదియునుగాక,

తే. గాండివికి నాఁడు నారాయణుండువోలెఁ
బాయ కీనాఁడు శ్రీకృష్ణరాయమణికి
దైవసన్నిభుఁ డప్పాజి దండ నుండఁ
జెనక శక్యంబె ప్రాలలోచనున కేని?

వీర—(పట్టరాని కోపముతో) ఛీ చాలింపు మింక నీ యసంబద్ధప్రలాపములు!

(3) గేయము

మరి నాబాటా! ఏ మని ప్రేలితివి? నిమ్ము జయింప ఫాలాక్షున కేని శక్యము గాదేని?

శా. ఫాలాక్షుం డెగ నాడునంతటి మదంబా! యోరి పాపాత్మ! మీ
కాలం బన్న భయంబు లేని మొడ దార్ఢ్యం బేలరా యిట్లు? శుం
ఠా! లజ్జింపక ప్రేలఁ జొచ్చితివె! నిన్ ఖండించి, నీ రక్తధా
రాళిన్ దర్పణముం బొనర్తు నిదె ఫాలాక్షుండు తృప్తుండు గాన్,

(కత్తి దూసి మీఁది కురుకును)

గజ—(వారించి) ఆఁ ఆఁ వత్సా! శాంతింపుము!

తే. వైరిపై కోపమున రాయబారిమీఁద
వాలు దూయుదురే రాచపాడి దొఱఁగి?
రాయ కిష్టపడగు సమాధాన మొసఁగి
అంపఁ దగుఁ గాని, యిది యశోహాని గాదె?

(కామానాయకునిదిక్కు కెంగంబై) ఓయీ! రాయలు నిన్ను రాయబారి
మొనర్పఁ బంపెనే కాని, మాకు రాజనీతి నుపదేశించుటకుఁ గాదు గదా!
మా సమాధానమును గొని నీ వింకఁ జనవచ్చును.

కామా—చిత్తము (అని, వెడలిపోవుచుండఁగా)

వీర—(వెనుకకుఁ బిలిచి) ఓరీ! మీ రాజుతో నే నిట్లంటి ననియుఁ జెప్పుము!

చ. ఎవని బలాన నీకు నెదు రెందును లే రని విఱ్ఱవీఁగెదో,
ఎవఁడుఁ గతింప నీదు బ్రతుకే తెలవాఱునొ, అట్టి దుర్మదా
న్వవు దురితాత్ము తిమ్మరుసురక్కసు దారుణమారణంబె యీ
బవరమునన్ దుదిన్ భరతవాక్యము కాఁగలదం చెఱుంగుమా!

కామా—(తనలో) వినాశకాలే విపరీతబుద్ధిః.

(నిష్క్రమించును)

గజ—వత్సా! ఏటికా తిమ్మరుసుమంత్రిపై నీ కింత యాగ్రహము? బ్రాహ్మణుని
మీఁదనా నీవు క్షాత్త్రమును జూపుట?

వీర—ఏనాఁ డాతఁడు కత్తి పట్టెనో ఆనాఁడే తన బ్రాహ్మణధర్మమును గోల్పోయి
నాఁడు. నాఁటి కొండవీటి యుద్ధమున నాతఁడు చూపినది బ్రాహ్మణధర్మ
మనియే యందురా?

గజ—అందుఁ దప్పేమి యున్నది? ప్రతిభటకుఁ దోడు శౌర్యమును గలవాఁ డగుటచే
అంతటి పరాక్రమమును జూపెను. అందువలన బ్రాహ్మణత్వమునే కోల్పోయిన
నట్లా? భారతయుద్ధమునఁ గుంభసంభవుఁ డట్టివాఁడే కదా!

వీర—మఱి, బ్రాహ్మణుఁ డని ద్రోణునిపై దయఁ జూపిరా పాండవులు?

గజ—నీ కింకను ధర్మసూక్ష్మము బోధపడినది గాదు వత్సా!

పిన — నా కప్పట్టున మారింఢర్మము దక్క. ఏలు ధర్మములతో సహా త్యజించెదను.

ఈశ్వ — ఇంక రాయలతో యుద్ధము తప్ప దనుమాట నిశ్చయ మైనది.

పెర — ఇంకను సందేహమా ?

గజ — అమాత్యశేఖరా ! ఇంక సమరసన్నాహము అతిశీఘ్రముగా జరుగవలెను. రాయలు మనపై దెత్తివచ్చుటకు ముందు మనమే యుద్ధసన్నద్ధుల మయియుండవలయును ! శాస్త్రములను గూడ పోచ్చరింపుడు.

ఈశ్వ — చిత్త ప్రభూ.

(అందఱు నిష్క్రమింతురు)

---

5 వ. రంగము — గజపతి యుద్యానవనము

[ప్రవేశము — రామనాయకుడు]

రామ — ఆహా ! ఏమి చిత్రమైన సన్నివేశము ! రాయలవారి యొక్క యాత్ర సఫల మైనచో, రాయల సీ దాసుని యీ చిత్రపటము నెట్లు చూచెదరో ! ఈ సుందర — ఆహా ! ఏమి తీర్చి దిద్దిన చిత్రపటము — అన్నపూర్ణాదేవి ప్రాణపతి యగుట మాధురితో నన్నుం గలిపికొని తన చెలికత్తెలతో సాధించు ప్రస్తావించినది. సుందరాంగు లెందఱో నన్ను యుద్యానవనమునకు రమ్మని పిలుచుచున్నది !

(ఎదుటఁ జూచి) అదిగో ఆ మూల అన్నపూర్ణాదేవి ! నిరాశ చెందిన దానివలె యిటు వచ్చుచున్నది. ఆహా ! ఏమి యా సౌందర్యము ! ఈమె సర్వాంగములు రాయలవారికే తగియున్నది గదా ! కానిమ్ము. ఈ పొదరింటనే దాగి యుండి యామె చిత్తవృత్తిని గనిపెట్టెదను ! (పొదరింట దాగి యుండును)

[ప్రవేశము — అన్నపూర్ణ రాయల చిత్రపటముతో]

అన్న — (చిత్రపటమువంకఁ జూచుచు) ఆహా ! ఏమి యీతని సమ్మోహనసౌందర్యము !

* (4) గేయము

ఈ దివ్యమంగళవిగ్రహ [illegible] ప్రత్యక్షముగ [illegible] ధన్యయౌదునుగదా! (ఆలోచన నభినయించి) ఈ చిత్రపటము [illegible] కారణంబగు అదృష్టమే! [illegible]!!

సీ. ఎలదోఁటలో నాఁడు చెలిఁగూడి కడుఁబ్రొద్దు
విహరింప నా కేల వేడు కాయె!
ఆయెఁ బో, అవ్వేళ కాసాంత నే యేల
గాయకుం జూచి బిచ్చగాఁడ నైతి!
బోయెఁ బో, అవ్వానిఁ బోనీక రావించి
పాడించి విన నేల బాళిఁ గొంటిఁ!
గొంటిఁ బో, యేల కైకొంటిఁ జిత్రపటమ్ము!
నాలోన నేలా విరాళిఁ గంటిఁ!

తే. గంటి కేప్రొద్దు నిటుర యేకటవు గాఁగ
మర్లభజనానురాగసింధువునఁ దోఁగి
యేల యీలీల నేఁ జాల బేల నైతిఁ!
కలయొ! యింతయు దైవసంకల్పబలమొ!!

(చిత్రపటమునందలి రాయలకు నమస్కరించి) [illegible]!

తే. ఎటులొ చేరిన యీ చిత్రపటమునందు
నిన్నుఁ గన్నది మొదలు నే నన్ను మఱచి
తెన్ను గానక తపియించుచున్నదాన;
నన్ను మన్నించు మెన్నఁడో నన్నెకాఁడ!

---

* ఉ. కాయజు సింహపీఠి యనఁగాఁ దగు పేరురమ్ము, సంజకెం
జాయలఁ బర్వఁజేయు నను జక్కెర మోవి మెఱుంగు, సోగకెం
దోయి బెడంగు, చిర్నగవుతోడి మొగంబు, పసిండిఁ గేరు మై
చాయయుఁ గల్గు నీ కుసుమసాయకుఁ బొందెడి కన్య ధన్యగా!

[ప్రవేశము — మాధురి]

మాధు—— సఖీ! ఇక్కడ నుంటివా? నీకై యిక్కడక్కడ వెదకితిని గదా!

అన్న—— ఎందుకే అంత శ్రమ?

మాధు —— నీతో.........

అన్న—— నాతో నేమి?

మాధు—— ఒక మాట చెప్పవలె నమ్మా!

అన్న—— (ఆత్రముతో) రాయబారవృత్తాంత మేనా మాధురీ? సుముఖమే కదా!

మాధు—— అయ్యో! యింక యేమి యున్నదమ్మా! గంధర్వులకు మనుష్యులకు మైత్రి పొసగునా?

అన్న—— (నిరాశతో) అంతేనా సఖీ? (నిట్టూర్చి) నా మనస్సునగల రక్తవాంఛలు గాపలసినవేనా? ఇందుకు వేరెని ఉపాయము లేదా మాధురీ?

మాధు—— లేకేమి? దానికై చేయవలసిన ప్రయత్నమంతయు చేసియే వచ్చితిని.

అన్న—— (ఆత్రముతో) చెప్పుము చెప్పుము యేమి చేసితివి?

మాధు—— (అన్నపూర్ణ చెవిలో నేమో చెప్పును)

అన్న—— (సంతోషముతో) ఇట్టి పనులు [illegible] ఒప్పునా?

మాధు—— ఇయ్యకొనక? సరే కాని, నీవు సత్వరము నీ ప్రియునకుఁ బ్రణయలేఖను లిఖింపుము. ఆలసించినఁ గార్యభంగ మగును.

అన్న — (భయము నటించుచు) అమ్మో ప్రణయలేఖయే?

మాధు—— ఎందు కమ్మా అంత భయము?

అన్న—— ఏమో యెట్లు పరిణమించునో!

మాధు—— విధిగా నిన్నుఁ బరిణయించును.

అన్న—— సాహసమగునేమో!

మాధు—— ఆఁ! సాహసము లేనిచో సంకల్పము కొనసాగు టెట్లమ్మా?

అన్న —— (తల వంచుకొని) సరే, సఖీ, నీ ఇష్టానుసారము నీవే వ్రాయుము.

మాధు —— (లేఖను వ్రాయుచుండును)

అన్న — ([illegible]) సఖీ! [illegible]

మాధు—ఆలాగే (పోయి, చిత్రపటమును గైకొనివచ్చి, తిరిగి చేతి కిచ్చును)

అన్న—(చేకొని, ఆలోచన సభినయించుచు చిత్రపటము క్రిందనే యున్న పద్యమును వ్రాసి, మాధురి చేతి కిచ్చి) చూడు చెలీ, సరిగా నున్నదేమో!

మాధు—(తనలోఁ జదువుకొని) బళే! ఇది ప్రేమాంకురితోత్తరము, సలక్షణముగా నున్నది.

అన్న—చాలులే నీ పరిహాసాలు.

[కామనాయకుడు బందరిచేటినుండి రాజవీధికి వచ్చుచుండును]

మాధు—(చిత్రపటమును గైకొని, యెదురుగాఁ జూచి) అదుగో! చెలీ! కామనాయకుఁడు వచ్చుచున్నాడు. నే నెదురేగి యాపటము నిచ్చి వచ్చెదను.

కామ—(దూరముగా నిలుచుండి) మాధురీ! నీకై నే నిరీక్షించుచుంటిని. నాకేమైన జాబు గలదా?

మాధు—లేకున్న మీ కింత కష్టపడి యిచ్చటికి రానిత్తునా? ఇదిగో మీ రాయబారమునకు ప్రత్యుత్తరము. రాయలవారి కందఁజేయుము (చిత్రపటము నిచ్చును)

కామ—(చేకొని, కన్నుల నద్దుకొని) నే నిపుడే పోయి వచ్చెదను.

మాధు—త్వరగా! మా చెలి సిద్ధముగా నుండునట్లు చెప్పుము.

కామ—అవశ్యము. (నిష్క్రమించును)

అన్న—(ఆనందముతో) సఖీ! నీ మేలు మఱువఁజాలను! నన్ను నా ప్రాణనాథునితో ముందె చేర్చితివి గదా!

మాధు—నాకుఁ బని యేమి గాని, యింత చక్కని చక్రవర్తిని పతిగఁ బొందుచున్న నీకు ముందుగా సఖీ?

అన్న—పరిహాస మేల చెలీ? ఒకవేళ నన్నాయన నిరాకరించిన నో.........

మాధు—ఆఁ! ఎంత మాట! నిరాకరించుటకు నీవంటి యువతులు లెక్కకు మించున్నా రని?

అన్న—అది కాదు.

మాధు—మఱియది?

అన్న—ఎట్లో యొకవేళ మా తండ్రి యీ సంబంధమునకు సమ్మతించు జాలరేమో యనుకొందము; మఱి మా యన్నమాత్ర మియ్యకొనఁడు గదా! అట్లయిన

రాయలవారి పేరెత్తినచో మండిపడుచుందురు. అట్లే ఆయన గూడ శత్రురాజు పుత్రిక నని నన్ను అనుగ్రహించునా యని........

మాధు— మీ తండ్రి సమ్మతింపవలయునేకాని మీ యన్న దేమనును? మరియు నీ చిత్రపటమును జూచిన వెనుక రాయలవారికి శత్రుభావము గూడ నుండునా యేమి?

(5) గేయము

[ఇరువురు నిష్క్రమింతురు]

---

6 వ. రంగము — రాయల మందిరము

[రాయలు అన్నపూర్ణ చిత్రపటమును దిలకించుచుందురు]

కృష్ణ— (తల పంకించి, చిరునవ్వుతో) ఆహా! ఏమి యీ బాలాంగి లావణ్యము!

తే. కొమ్మ గా దిది బంగారుబొమ్మ గాని
ఇంతి గా దిది జాజిపూబంతి గాని
కలికి గా దిది మరుని పూములికి గాని
భామ గా దిది లావణ్యసీమ గాని.

తిమ్మనాయకుడు పలికినది యథార్థమే.

ఉ. మున్ను ప్రశస్తి గన్న పువుఁబోణుల నెందఱఁ జూడలేదహో!
ఎన్నఁడు నిట్టి రూపవతి నే కననైతిని గాక; నేఁడుగా
కన్నులు గల్గినందులకుఁ గంటి ఫలంబు! ముదంబు మీఱ నిం
కిన్నలినాక్షిఁ బొందు ఘటియిల్లిననే కద జన్మ ధన్యమౌ!

[చిత్రపటము క్రిందఁ జూచి] ఆఁ! ఏదిదేమి లిఖింపఁబడియున్నది! [అని చదువును]

తే. ఎంత ధన్యురాలో రుక్మిణీకాంత నాఁడు
ఎట్టకేలకుఁ గృష్ణుఁ జేపట్టఁ గలిగె!
నామగుణసామ్య మెంచి నిన్ వలచి నేఁడు
ఎటు కృతార్థతఁ జెందెనో యీ [illegible]!

[illegible] కృష్ణ[illegible]! [illegible]! [illegible] [illegible] [illegible]! [illegible]
[illegible] అప్పాజీ [illegible]మే [illegible]...

[ప్రవేశము — తిమ్మరుసు]

తిమ్మ— వత్సా! ఏమి [illegible]?

కృష్ణ— (లేచి, [illegible]) [illegible] ఈ చిత్రపటమును దిలకించుచున్నాను [illegible]! [illegible] చిత్రపటమును చూపును]

తిమ్మ— ([illegible]) ఏమి [illegible]!

కృష్ణ— అంతయు మీ యనుగ్రహవిశేషమే.

తిమ్మ—

తే. ఖండనంబున నిన్నుఁ జేపట్టనున్న
యల జయశ్రీయె అన్నపూర్ణాహ్వయమునఁ
బ్రణయసందేశ మను శుభాహ్వాన మంపి
బళిర! చేకూర్చె నీ కుమారాభర్తృగరిమ.

కృష్ణ— (మందహాసముతో) అహా! ఎంత గంభీరభావబంధుర మయ్యెడి మీ హృదయము!

తే. గజపతిక మాకుఁ బట్టణికంబుఁ గూర్చి
శైవవైష్ణవసామరస్యంబు నెఱప
లెస్స సూచించు మీ శుభాశీస్సు బళిర!
వరకృపావృష్టి యుష్మదద్వైతదృష్టి!!

తిమ్మ— [illegible]
[illegible] !

కృష్ణ— వాస్తవమే.... కాని, గజపతి [illegible] ?

తిమ్మ— [illegible] ? మన [illegible].

కృష్ణ— ఎట్లు ?

తిమ్మ— ఆతఁడును [illegible]
మనము మాత్రము దానినిఁ గాదనఁ గలమా ?

కృష్ణ— అట్లైన [illegible] ?

తిమ్మ— ప్రతికూలింపఁగ పోవచ్చును.

కృష్ణ— అట్లు [illegible] ప్రతికూలురు [illegible]
[illegible] దెట్లు ?

తిమ్మ— కత్తి [illegible] గజపతి కాఁడు, [illegible] వీరభద్రుఁడు.

కృష్ణ— అతఁడు మాత్రము ఆ తండ్రి [illegible] కాఁడా ?

తిమ్మ— అయిన [illegible] ?

తే. తండ్రి సుగుణంబు లతని సంతతికి నెల్ల
సంక్రమించు నటన్న నిశ్చయము గలదె ?
అల్లదే లక్ష్మియును మఱి హాలహలము
పాలకడలి నే కాదె యుద్భవము గాంచె!

కృష్ణ— [illegible]... కాని, ఆ తండ్రి యోగ్యత [illegible] ?

తిమ్మ— [illegible]
[illegible]
[illegible] గజపతి [illegible] ?
[illegible].

కృష్ణ— [illegible]
[illegible]
[illegible] వీరభద్ర [illegible]
[illegible] కావున సమరసన్నాహము
లన్నియు సత్వరమే పూర్తి గావింపుఁడు.

[illegible]

కృష్ణ— [illegible] కళింగదేశమునకుఁ గదలి పోవిందు.

తిమ్మ— [illegible] కళింగదేశ [illegible]

[illegible] మైనది.

[illegible] వెడలంటకు [illegible] నిరుపించవలే?

[illegible]

కృష్ణ— [illegible] ! [illegible] మనను పరీక్షింపఁ గోరి, నాచేఁ జెప్పించ దలఁచి [illegible] నీకు మాత్రము తెలియదా?

> తే. అమరగురు నంచు ధీశాలు లైనవారు
> [illegible] జాలువారు
> అన్నివిధముల నీతోడు దీటైనవారు
> లేరె మీ తమ్ముఁడును, మీ కుమారవరుఁడు?

[illegible] నియమింపుఁడు.

తిమ్మ— [illegible] విషయము.

కృష్ణ— [illegible]?

తిమ్మ— మనము [illegible] యుద్ధము అన్నియు నొక యెత్తు, ఈ యుద్ధ [illegible] యెత్తు [illegible]!

కృష్ణ— [illegible]?

తిమ్మ— కళింగమునకు [illegible] మార్గము [illegible] దుర్గ [illegible].

కృష్ణ— అయిన నేమి?

తిమ్మ— అందుచే శత్రువుల [illegible] యదుకొనలేనము, మనకుఁ బ్రతికూలములును గావచ్చును.

కృష్ణ— ఒకు లైనఁ బర్వతముల భేదింతము, అరణ్యముల భేదింతము. ఇంతే కదా!

తిమ్మ— అది యెంత సులభసాధ్యమైన పని కాదోయీ!

కృష్ణ— మన వీరభటుల కయ్యది యెంత పని అప్పాజీ?

తిమ్మ — అంతే కాదు. ఆ గజపతి కిపుడు ఒకవైపు పాత్రులును, మఱొకవైపు సుల్తానులును సహాయులుగా నుండుటచే ఈమారు ప్రత్యక్షయుద్ధ మంత సుకరముగా నుండు నని తోఁచదు.

కృష్ణ — మన బుద్ధిబలముముందు వారి పశుబల మేపాటి దప్పాజీ?

శా. నాఁడా క్రీడికి భారతాహవమునన్ నారాయణుండట్లు, లీ
నాఁ డీరీతిగ నాకు మీరు మదగణ్యంబైన పుణ్యంబునన్
దోడై సర్వము నిర్వహింప, రిపుసందోహంబుఁ జెండాడి య
ల్లాడం జేయనె? వెక్కుమాట లిఁక నేలా? నేఁ డిదే చూడుఁడీ!

తిమ్మ — కాని వత్సా! నీవుమాత్ర మీ యుద్ధమం దెట్టి సాహసమునకును బోవక, కడుంగడు జాగరూకుఁడవై మెలఁగవలయుఁ జుమా!

కృష్ణ — మీ యాజ్ఞమేరకు వర్తించెదను

[వెరలో ప్రయాణభేరి మ్రోఁగును]

తిమ్మ — అదిగో ప్రయాణభేరి! మనకు వేళ యైనది. రమ్ము పోదము.

[నిష్క్రమింతురు.]

---

7 వ. రంగము — కళింగరాజ్యప్రాంతము

[ప్రవేశము — యుద్ధవేషముతో రాయలు]

కృష్ణ — (ఆనందముతో)

ఆహా! యీ కళింగరాజ్యప్రాంతమునఁ గాలిడినదిమొదలు నాకేమో యనిర్వచనీయమగు నానంద ముదయించుచున్నదే!

(ఊహ నటించుచు)

తే. తొగలరాయనిఁ గేరు ఆ నగుమొగంబు
కలువ ఱేకుల మీఱుఁ గన్గవ బెడంగు
కన్ను మూసినఁ దెఱచినఁ గానిపించు
బళిర! మఱవంగఁ దరమె యా నెలఁత రూపు!

[illegible] ఖడ్గము)

[illegible] ! ధైర్య మంతయు [illegible] [illegible] ! [illegible] యోధవీరులారా! ఏల యిట్లు పురోగమనం [illegible] ?

శా. మత్తారాతిమదేభయూథములకుం బంచాననప్రక్రియా
స్ఫూర్తిన్ [illegible] విహారముల్ సలుపు మీ కేళీల నేలా సము
న్నత్తేజంబును గోలుపోయి వెఱఁ గందన్? నే నిదే వచ్చితిన్
కత్తుల్ దూసి [illegible] ఖండముల [illegible] చీల్చి చెండాడుఁడీ!

[illegible]

[తెర లో]

శా. చాలుం జాలు నిదేటిసాహసము వత్సా! యిట్టు లేకాకివై
యేలా దూఁకెదు ఖండనాపది నహో! యీ సాహసస్ఫూర్తికిన్
గాలం బా యిది? సల్గడల్ రిపులు మూఁగన్ గానవే? ఆఁగు! మీ
లీలన్ జేనికి గొంటెగాఁ జనుట మేలే? కృష్ణరాయాధిపా!

కృష్ణ— (ఆలించి) ఏ మది అప్పాజీ కంఠధ్వనివలె నున్నదే! కాక, నన్ను వత్సా యని పిలుచునంతటివార లెవ్వరు? (ఎదుటఁ జూచి) అరుగో అప్పాజియే!

తిమ్మ— (తొందరగాఁ బ్రవేశించి) వత్సా! ఏమి యీ సాహసము! శత్రుమధ్యము నకుఁ బోవల దని నే నంతగాఁ జెప్పియున్నను సమయమునకు మఱచితివిగా!

కృష్ణ— అప్పాజీ! నా యపరాధము మన్నింపుఁడు. శత్రువీరులు విజృంభించు టయు, మన యోధవీరులు స్తంభించుటయుం జూచి సైరింపఁజాలనైతిని.

తిమ్మ— సాహస మొనర్చుట కిది సమయము గాదోయీ! ఇరువైపులను రిపువర్గము ముట్టడించియుండుటచే మన మిపు డపాయమునకు గుఱియైతిమి సుమా!

కృష్ణ— (ఆశ్చర్యముగా) అపాయమా?

తిమ్మ— లేకున్న మన సేన లిట్లు స్తంభించుట యేల?

కృష్ణ— అటు లయిన మన కిపుడు కర్తవ్యము?

తిమ్మ— భేదోపాయమే. కౌటిల్యనీతిచే దక్క వేఱొక సాధనము కనిపుడు శత్రువులను వశపఱచుకొనుట దుర్ఘటము. అదే యోజించుచున్నాను. (ఆలోచన నటించును).

కృష్ణ— బుద్ధివైభవమున బృహస్పతిని మించిన మీ కసాధ్య మనునది గలదా? రాజ్యములు నేలించినను బాలించినను భవాదృశులే కదా!

సీ. ప్రద్యోతుఁ గికురించి, వత్సేశుఁ గాపాడె
ఘనుఁడు యౌగంధరాయణుఁడె కాదె!
నందులన్ మాయించి, చంద్రు గద్దియ నిల్పె
ధీరుఁడౌ చాణక్యసూరి కాదె!
ఢిల్లీశు నోడించి, యోర్గల్లురుద్రునిఁ బ్రోచెఁ
దంత్రజ్ఞుఁడౌ యుగంధరుఁడె కాదె!
మనుమభూపాలు సామ్రాజ్యంబునన్ నిల్పె
వెంచియున్ దిక్కనార్యుండె కాదె!
హరిహరబుక్కరాయంద్రచే నేలించెఁ
త్యాగి విద్యారణ్యయోగి కాదె!

తే. నాఁటికిన్ నేఁటికిన్ మ ఱేనాఁటికేని
సాటి యెందును లేని మీబోటి ఘనుల
ప్రతిభయే కాదె భూరిసామ్రాజ్యములను
నించి రాజులచేత నేలించుచుంట!!

మఱి యూహాను—

తే. ఇంత సామ్రాజ్య మే నిట్టు లేలు టెల్లఁ
బలుక నేటికి, మీ చేతిచలువఁ గాదె!
ఉర్వి నప్పాజియే లేకయున్న నేఁడు
కృష్ణరాయల కీర్తి కిం కేది దిక్కు?

అప్పాజీ! ఎట్లయినను ఈ యుపద్రవమునుండి యుద్ధరించి, ఆంధ్రసామ్రాజ్యమును నిల్పఁబెట్టునట్లు నన్నాశీర్వదింపుఁడు! (మోకరించి నమస్కరించును)

తిమ్మ— (లేవ నెత్తి) వత్సా ! నా యాశీర్వాదమున కేమి ?

తే. ఉత్కలశ్రీకరగ్రహణోత్సవమున
ఆంధ్ర తేజంబు ఆంధ్రత్వ మాంధ్రయశము
చిరతరస్థాయిగాఁ బ్రతిష్ఠింపుమయ్య !
ఆంధ్రభోజేంద్ర ! కృష్ణరాయక్షితీంద్ర !

కృష్ణ— ధన్యోఽస్మి ధన్యోఽస్మి !

తిమ్మ— ఈవలకే మన కాపదునార్గురు పాత్రులతో సంధి కుదిరినట్లుగా వారికి మన చారులచే జాబులను గానుక పెట్టెలను బంపి, గజపతికిని వారికిని అంతః కలహములు కలుగఁజేసెదను. దానితో మన కార్య మనుకూలము కాఁగలదు. కాని, వత్సా ! నీవు మాత్ర మీనాఁడు నన్ను వీడియుండరాదు సుమా !

కృష్ణ— అవశ్య మట్లే కావింతును.

తిమ్మ— రమ్ము పోదము.

[నిష్క్రమింతురు]

---

8 వ. రంగము — గజపతి మందిరము

[గజపతియు, మంత్రి ఈశ్వరభట్టు, కూర్చుండి యుందురు]

గజ— ......మఱి పాత్రు లెట్లున్నారు ?

ఈశ్వ— ఏమో వారి వైఖరిఁ జూడ ననుమానాస్పదముగానే యున్నది.

గజ— [ఆశ్చర్యముతో] ఆఁ ! రాయలతో యుద్ధ మొనర్ప ననుజ్ఞ యిప్పింపుఁ డని యానాఁడు వారే నన్నుఁ గోరిరే !

ఈశ్వ— నిజమే. కాని, సామంతు లగుటచే నెన్నఁటికేని వారికి స్వాతంత్ర్యాభిలాష యుండకపోవునా ?

[తెరలోఁ గలకలము]

గజ—[ఎదుటః జూచి] ఏ మా యలజడి! అటు చూడుఁడు. మన భటుఁ డాత్ర ముతో నిట్యోడకే వచ్చుచున్నాఁడు!

భటుఁడు—[ప్రవేశించి, నమస్కరించి] దేవా! రాయలవారి చారులు మాయవేషము లతోఁ బాత్రులకడకు ఏవో కొన్ని పెట్టెలను జాబును దీసికొని పోవుచుండఁగాఁ బట్టి ఈ జాబును లాగికొని తెచ్చితిని. దేవర చిత్తగింతురుగాక!

(జాబు నిచ్చును)

గజ— ఆమాత్యశేఖరా! అం దేమి వ్రాయఁబడియున్నదో చదువుఁడు.

ఈశ్వ— చిత్తము (జాబు నందుకొని, విప్పి చదువును)

" శ్రీకృష్ణదేవరాయసార్వభౌముఁడు గజపతిమహారాజు సామంతు లగు పదునార్గురు పాత్రులకు సాదరంబుగా వ్రాయునది యే మనఁగా.— లోగడ మీరు మాకు వ్రాసినచొప్పున మీ కోరిన షరతుల కంగీకరించి, యిందుతో మీకుఁ బ్రకృతము ధనకనకవస్త్రాభరణాదులను బంపుచున్నాము. వీనిం గైకొని, మీరు వాగ్దానము చేసినచొప్పున నేఁడే గ...జ...ప...తి...ని...

[చదువుటకు సందేహించును]

గజ— చదువుఁడు. అది పరుఁ డన్న మాట గదా!

ఈశ్వ—[మరలఁ జదువును]

......మీరు వాగ్దానము చేసినచొప్పున నేఁడే గజపతిని బట్టి తెచ్చి మా కర్పించునది.

ఇట్లు మీ మిత్రుఁడు,
శ్రీకృష్ణదేవరాయసార్వభౌముఁడు.

గజ—(ఆశ్చర్యముతో) ఏమి యీ వైపరీత్యము! (భటునితో) పెట్టెలలో నే మున్నదో చూచితివా?

భటు— చిత్తము. గొన్ని యమూల్యాభరణములును, చీనిచీనాంబరములును, గొంత ధనము నున్నది ప్రభూ!

గజ— సరే నీవు పొమ్ము.

[భటుఁడు నిష్క్రమించును]

గజ— ఎంత ద్రోహము చేసికొన్నినారు పాత్రులు! అపాత్రులు! వారే యిట్లయిన నింక మిత్రుల మాట చెప్పవలయునా?

ఈశ్వ— ఇది యంతయు తిమ్మరుసుమంత్రి ప్రజ్ఞావిశేషమే యైయుండును.

గజ— భట్టారకా! మన కిపుడు కర్తవ్యము?

ఈశ్వ— (ఆలోచనముగా) ప్రకృతము మనము దూరముగాఁ దలఁగి కొంతకాల మరణ్యప్రాంతమునఁ దలదాఁచుకొనుటయే మంచిదేమో!

గజ— (తల పంకించి నిర్వేదముతో) ఆహా యెట్టివాని కెట్టి గతి పట్టినది!

శా. పాత్రుల్ పాత్రులె యంచు మిత్రు లనుచున్ భావించితిం గాని, స్వ
మిత్రద్రోహు లటం చెఱుంగనయితిన్, మేలాయె! నిం కెట్టులీ
శత్రువ్రాతము గెల్వ నేర్తు నడియాసల్ గాక? నేఁ డెట్టులో
మైత్రీచాతురిఁ జూపి రాయలను సంబంధించుటే శ్రేయమా.

ఈశ్వ— ఇదియు మంచి యోజనయే. కాని, యువరాజుగా రందులకు సియ్యకొందురని తోఁచదు.

గజ— ఆతనిలో నేమి? నిష్ఫలాశయములకు నుప్పొంగు తన యకారణోద్రేకము నుపశమింపఁ జేసికొనుట కాతని కింకను రాజ్యానుభవము లేదు. కానీ, తిమ్మరుసుమంత్రికే కబురంపెదను.

భటుఁడు— (ప్రవేశించి, నమస్కరించి) దేవా! తిమ్మరుసుమంత్రిగారు తమ దర్శనార్థము వచ్చియున్నారు.

గజ— [ఆశ్చర్యముతో] తిమ్మరుసుమంత్రియా?

భటు— అవును ప్రభూ!

గజ— (భటునితో) సరే, సత్వరము లోనికిఁ బ్రవేశపెట్టుము.

భటుఁడు— చిత్తము,

[నిష్క్రమించును]

గజ— ఇం దేదో విశేష మున్నది!

ఈశ్వ— మనతో మైత్త్రి ఘటింపఁజేసికొనుటకే యైయుండును,

[ప్రవేశము — తిమ్మరుసు]

గజ— (లేచి) తిమ్మరుసుమంత్రిపుంగవుల కభివాదనములు.

తిమ్మ— శుభప్రాప్తి రస్తు!

గజ— (ఆసనమును జూపును)

తిమ్మ— (కూర్చుండును)

గజ— మీ రాక కేదో మహత్తరకారణము........

తిమ్మ— కలదు...మహారాజా!...నాదొక...మనవి.

గజ— మాతోనా?

తిమ్మ— అవును.

గజ— ఏ మది?

తిమ్మ— సింహాసనసంపత్కులయగు విజయనగరాధిపతులకు చంద్రికసింహాద్ర్యాదుల సమున్నతులకు వా రిట్లు గలహించుట యెంతయు ఆలోచనీయముగా నున్నది.

గజ— ఇందు ఆలోచనీయ మే మున్నది? సామ్రాజ్యకాంక్ష రాజధర్మమే కదా!

తిమ్మ— అగును గాక. దేని కైనను మేర యున్నది గదా!

గజ— ఇందు మేర మీఱినవా రెవరు?

తిమ్మ— ఎవ రైన నేమి? పరిసరసామ్రాజ్యాధీశ్వరులగు మీ రుభయులును క్షీర నీరన్యాయముగాఁ గలిసిమెలసి యుండిన నిరుపక్షములకును శ్రేయస్కరము గదా! మఱి యితరరాజు లెవ్వరేనియు మిమ్ముఁ దేఱిచూడఁ గలరా?

గజ— అటు లయినను మీ రాయలు మాయెడఁ జూపు ధిక్కారమును సైరింపు మందురా?

తిమ్మ— ధిక్కారమా? సమరమె ముల్లకయే కదా నాఁడు రాయలు సంధికై మీకు రాయబార మంపినది! అదియు ధిక్కారమే యందురా?

గజ— ఆ సంధిసందేశ మెట్టిదో మీరు మాత్రమ తెలియదా?

తిమ్మ— పోనిండు, అయిన దేదో యైనది. ఇఁకనుండియైన మీ రిరువురును ఆప్త బాంధవులట్లు వర్తించుట......

గజ— (ఆశ్చర్యముతో) ఆప్తబాంధవులట్లు? (నవ్వి) ఆర్యా! యిది పొసంగని మాట.

తిమ్మ— [illegible] దేహము వలదు. ఈ విషయమున రాయలను ఒప్పించు భారము నాది. లేకున్న ఏకడ కరుకెంతునా?

గజ— (పర్యాలోచనముగాఁ దల పంకించి) దానికి విధానము?

తిమ్మ— మీకు తెలియని దే మున్నది? మీ రిరువురును గలిసి యేకకుటుంబముగా నేర్పడుటయే యద్దానికిఁ దగిన విధానము.

గజ— ఏకకుటుంబముగా?

తిమ్మ— అవును.

గజ— ఎట్లు?

తిమ్మ— రాయల వయోరూపగుణాదులు మీ రెఱింగినవే కదా!

గజ— అయిన?

తిమ్మ— మరి మీకును......యుక్తవయస్క యగు......పుత్రిక......

గజ— రాయలనిందు పక్షపాతమున మీ రిట్లు......

తిమ్మ— కాదు. పక్షపాత మెన్నఁటికిని గాదు. త్రికరణశుద్ధిగా మీ యుభయుల శ్రేయస్సును గోరియే యీ విషయము మీతోఁ బ్రస్తావింప వచ్చితిని.

ఇట్టి సంబంధములు చరిత్రయందు అపూర్వములును గావు. చోళచాళుక్య రాజులు అన్యోన్యబాంధవమున నెట్లు వర్ధిల్లిరో మీ రెఱుంగనిది కాదు గదా అట్లే మీ రుభయులును గయ్యము మాని, వియ్యమున నేక మై వర్ధిల్లఁ జూచుటయే నా యభిలాష. ఇందు నన్ను అన్యథా భావింపకుఁడు.

గజ— (తనలో) ఈతఁడు నే ననుకొన్న మార్గమునకే వచ్చినాఁడు. ఇపు డింతకన్న గత్యంతరము లేదు. (ప్రకాశముగా) కాని, మా వీరభద్రునితో...ఈవిషయమై...

తిమ్మ— అతని దే మున్నది? మీరు సర్వతంత్రస్వతంత్రులు!

గజ— మఱి మా అమ్మాయి యభీష్ట మెట్టిదో...

తిమ్మ—అట్లే కానిండు. కాని, యదియు అన్యథా యుండఁబో దనియే నా నమ్మకము.

గజ— సరే, ఆలోచింతము.

తిమ్మ— సెలవు.

గజ— మంచిది.

(తిమ్మరుసు నిష్క్రమించును).

గజ— అమాత్యశేఖరా! చూచితిరా: ఎట్టి సంఘటనము తటస్థించినదో! మన కిపుడింతకన్న గత్యంతర మేమి యున్నది?

ఈశ్వ— ఇది కేవలము దైవసంఘటనమే. కాకున్న నిట్టి దెన్నఁడైనను జరుగు నని యనుకొంటిమా? పోనిండు, ఆంధ్రకళింగసామ్రాజ్యములు రెంటికిని ఇది శ్రేయోదాయకమే యగును.

గజ— మీ రింక తత్క్షణమే వివాహసన్నాహము గావింపుఁడు.

ఈశ్వ— చిత్తము.

(ఇరువురు నిష్క్రమింతురు)

---

9 వ. రంగము — గజపతి యుద్యానవనము

[ప్రవేశము — అన్నపూర్ణ]

అన్న— (పట్టరాని యానందముతో)

(6) గేయము

మాధు— (ప్రవేశించి) సఖీ! ఈ సమయమున నీ విట్లు వనవిహార మొనర్చుచుండిన నెట్లు? సుముహూర్తము సమీపించిన దఁట! తండ్రిగారు నిన్నుఁ బిలుచుకొని ర మ్మన్నారు.

అన్న— మాధురీ! నేఁడు కదా నీ మూలమున నా నోము ఫలించినది, నా జన్మము ధన్య మైనది! నీ ఋణ మెట్లు తీర్చుకొందునే?

మాధు— బాగుగా నున్నది! ఇందు నేఁ జేసిన దే మున్నది? తిమ్మరుసయ్యవారి ప్రజ్ఞావిశేషమే దీని కంతకును గారణము. సరేకాని, సఖీ! ఆ విద్యానగరము కన్నులపండువగా నుండు నఁట, మఱి నన్నుఁగూడ నీతో......

అన్న— అ దేమే య ట్లనుచున్నావు? సరిసరి, నీవు లేకుండఁ బ్రయాణమా? రమ్ము పోదము.

(ఇరువురు నిష్క్రమింతురు)

---

10 వ. రంగము గజపతి భవనమందలి వివాహమండపము

[ప్రవేశము — వీరభద్రగజపతి]

వీర— (నలువైపులు పాఱఁజూచి, ఆశ్చర్యముతో) ఈ పందిళ్లేమి? ఈ తోరణము లేమి? యుద్ధసమయమున నిట్టి వైభవమునకుఁ గారణ మేమో! (బిగ్గరగా) ఎవ రక్కడ?

[ప్రవేశము — దాసి చండిక]

చండి— (నమస్కరించి) ఏం బాబూ!

వీర— చండికా! ఈ యలంకారము లన్నియు నెందులకు?

చండి— పెళ్ళి గాదు మఱి!

వీర— (ఆశ్చర్యముతో) పెండ్లియా?

చండి— అవును బాబూ!

వీర— ఎవరికి?

చండి— ఎవరికేమిటి? అమ్మాయిగారికే.

వీర— అన్నపూర్ణకా?

చండి— అవును బాబూ! మీకుఁ దెలియదా?

వీర— తెలిసిన నడుగుట యెందుకు?

చండి— సిత్రంగా వుందే!

వీర— (ఆలోచనతో) చిత్రము కాదు, ఏదో తంత్రమే......సరే కాని, ఎవరి కిచ్చి?

చండి— రాయలవారికి.

వీర— (అదరిపడి) ఆఁ! రాయలకే?

చండి— సిత్తం.

వీర— ఎవరు నిశ్చయించిరో?

చండి— తిమ్మరుసయ్యవారే స్వయంగా వచ్చి యేలినవారితో ఏమేమో మాట్లాడారఁట. అందుపై పెళ్ళి నిశ్చయించి, యీ యేర్పాట్లన్నీ చేశారు. అయ్యగారు తెలుసుకొంటే యెంత?

......

వీర— (కోపముతోఁ దనలో) ఎంతలో నెంత జరిగినది! ఔరా! తిమ్మరుసుమంత్రి ఎంతటి మేధావి! కాదు కాదు, ఎంతటి మాయావి!! కాకున్న నేను యుద్ధ రంగమునుండి వచ్చులోపలనే ఏవో కల్లబొల్లిమాటలు చెప్పి నా తండ్రి నిట్లు వంచింపఁ జాలునా?

ఆ తిమ్మరుసు వంచించె నన నేల? వంచింపఁబడుటకు మా తండ్రి మాత్ర మే మంత రాజ్యతంత్ర మెఱుంగని బాలుఁడా? భీరుఁడా? ఇది మనఃపూర్వకముగాఁ గావించిన పనియే. ఇందు నేనే మా తండ్రిచే వంచింపఁబడితిని.

ఆ మంత్రిహతకుఁ డేమో ప్రతిభాశాలి యని ఆదినుండియు మా తండ్రికి ఆతని పట్ల గౌరవమే. లేకున్న ఈ యుద్ధసమయమున మా రాజభవనమును బ్రవేశించుటకు ఆ కుటిలశాస్త్రవునకు గుండె లుండునా? ఈ ముప్పున కంతటికి అదియే మూల కారణము.

ఈ హేయకార్యమునకు నేను సమ్మతింప ననియే కదా నాకుఁ దెలుపకుండ, నన్ను వంచించి, నే వచ్చులోపలనే, కొంప మునిఁగిపోయినట్లు మా తండ్రి యీ సన్నాహము గావించెను! హుఁ! తనకు ఈనాఁటికిఁ బుత్రుఁడే శత్రు వై, శత్రువే మిత్త్రుఁ డాయెఁ గా! ఏమి కాలవైపరీత్యము!

ఆ గర్భశాత్రవునిఁ కెట్టపట్టుటకు సోదరి యె ట్లియ్యకొనెనో! వీరాధివీరుఁ డగు తండ్రియే యి ట్లయినపుడు ఇంక సోదరి ననుకొనుట యెందుకు?

దిగంతవిశ్రాంతయశోవిభూషితులగు గజపతులకు నేఁటి కెంతటి తలవంపు ఘటిల్లినది! దుర్భరము! దుర్భరము!!

శా. ఔరా! యెంత నికృష్ట కార్య మిది!! జన్మారాతితో వియ్యమా?
శూరత్వాంబును గంగఁ గల్పి, సతిరాజుల్ నవ్వ, సద్వంశవి
స్ఫారోదారయశోలతన్ జెఱుతురే? చాలింపలు, ఈ పెండ్లియున్
ఘోరంటంబును మంటఁ గల్పనియెడన్ నే వీరభద్రుండనే?

(పరిక్రమించి, యించుక యోజించి)

ఇనుమును బట్టి యగ్నికి సమ్మెటపోటు లన్నట్లు ఆ దష్టశాత్రవుఁ డగు రాయల మూలమున నా సోదరియెడలఁ గూడఁ గాఠిన్యమును వహింపవలసిన వాఁడ నైతిని గదా! (తల వంకించి) హుఁ, సామ్రాజ్యసంకల్పమునకును

[illegible] జాల మార్గము. [illegible] నా యీ నిశ్చయమునకు [illegible] !

చండి— ఏం బాబూ?

వీర— చిన్న — ఒక కార్యమును చేయవలసియున్నది.

చండి— ఆ దేదో చెప్పండి బాబయ్యా!

వీర— (చండిక చెవిలో ఏదో చెప్పును)

చండి— (కనులు త్రిప్పుచు) సిత్తం సిత్తం అలాగే చేస్తా.

వీర— భద్రము సుమా!

చండి— నాకు చెప్పాలా బాబూ?

వీర— మంచిది.

[ఇరువురు నిష్క్రమింతురు]

---

11 వ. రంగము — తిమ్మరుసు మందిరము

[ప్రవేశము — తిమ్మరుసు]

తిమ్మ— ఎట్లో నేఁ డీ విపత్సముద్రమునుండి బయటఁ బడఁగలిగితిమి. ఈ వియ్యముచే గర్భశత్రువగు గజపతి యాప్తవర్గములోనివాఁ డయ్యెను; పరరాజుల నిర్బంధమునఁ జిక్కి తపించుచున్న నా దేశమాతకు నా తెలుఁగుతల్లికి దాస్యవిముక్తియుఁ గలిగినది. ఇంక మా రాయలు నిష్కంటకముగా రాజ్య మేలికొనవచ్చును.

(పరిక్రమించి సాలోచనముగా) కాని, వీరభద్రగజపతి ఏమాత్రము నమ్మఁదగినవాఁడు కాఁడు. తేనె పూసిన కత్తి.

ఉ. నాఁటి పరాభవాగ్ని మది నాటి తపించెడు వీరభద్రుఁ డే
నాఁటికి నేరి కేమి ఘటనం బొనరించునొ క్రూరచిత్తుఁ డై?
నేఁటి వివాహవేళ గమనింపఁగఁ దుస్సృఖలక్షణంబు, నా
కేటికొ సంశయం బొదవె; ఏ నిఁక నేమఱియుండఁ జెల్లునే?

అతఁ డెంతటి కైనను జాలినవాఁడే. తండ్రి వైఖరి వేఱు, కుమారుని వైఖరి వేఱు, (తల పంకించి) కానిమ్ము, ఈ రాత్రి రాయల శయనమందిరమునకు సమీపముననే జాగరూకుఁడ నై యుండెదను.

(నిష్క్రమించును)

---

12 వ. రంగము — రాయల శయనమందిరము.

[రాయలు శయ్యపైఁ బరుండి యుందురు]

కృష్ణ— ఆహా! నా యదృష్టవశ యనుగ్రహమున నేఁడు కృతార్థుండ నైతిని గదా!

శా. వేరం బెల్ల నడంగి దంతివిభుతో వియ్యంబు చేకూరెఁ, బెం
పారం గైవస మయ్యె నింతట విశాలాంధ్రంబు సర్వంబు, దే
వేరింగాఁ గయికొంటిఁ గోరిన సతిన్ బ్రేమోపధానంబు; నిం
డారెన్ సర్వమనోరథంబులును; భాగ్యం బన్న నాదే కదా!

(ఎదుటఁ జూచి) అదిగో నా యర్ధాంగలక్ష్మి వచ్చుచున్నది. నేను నిద్ర నటించి, యీమె విలాసము నొకింత గమనించెదఁగాక. (కన్నులు మూసికొని యుండును)

[ప్రవేశము — అన్నపూర్ణ]

అన్న— (చూచి) ఏ మిది, ఇట్టివేళ నాథున కప్పుడే నిద్ర పట్టినది! (కొండొకసేపు ఆఁగి, కూర్చుండి వీణ వాయించుచు గాన మొనర్చును)

(7) గేయము

కృష్ణ— (లేచి, వెనుకవైపునుండి వచ్చి, కనులు మూయును)

అన్న— (లేచి, ఆనందము నభినయించును)

కృష్ణ— ప్రేయసీ! సహజసౌందర్యభూషితవగు నీకు ఈ మేని భూషణములు ఎక్కువేముండు దేవునకి యిన్నవి సుమా!

అన్న— నాథా! ప్రేమమయులగు మీ కట్లు కాన్పించుచున్నదేమో కాని.....

కృష్ణ— ఆఁ! కలిగి కలిగినవారికొన్న ప్రేమస్వరూపిణివి నీవు గాక!

తే. ఆజి విపుల సేనలతో జయించి
పేరుగన్నాఁడ వీరాధివీరుఁ డనుచు,
నను జయించితి వీవు విన్ననువుచేత
శీలకులరూపసంపదచే లతాంగి!

అన్న— జీవితేశ్వరా! అవివేకినియు మా తండ్రి గావించిన యొగ్గులు గణింపక న న్నిట్లు అర్థాంగినిఁగా గ్రహించిన మీ ప్రణయముముందు నా దేపాటిది?

కృష్ణ—

తే. పొలఁతిరో! నాఁడు నీ చిత్రఫలకమందుఁ
గంటి భవదీయమోహనాకార మొకటె
మాయురే! దానిలో నింత హాయి నించు
నమృతహృదయంబు గల దంచు నరయ నైతి.

(అన్నపూర్ణ మీఁది కొఱగును; ఒడ్డాణమునుండి కత్తి జాఱి క్రిందఁ బడును; ఉభయులు నివ్వెఱపడుదురు)

కృష్ణ— (అదరిపడి) ఏమి యీ వైపరీత్యము! ఈ తరుణ మేమి? కృపాణధారణ మేమి? (తల పంకించి) తెలిసినది. ఇదియా తంత్రము?

ఓసీ గోముఖవ్యాఘ్రమా! ఇదియే కాఁబోలు మీ దేశాచారము! కుల సంప్రదాయము! ప్రణయదేవత వని భావించితినే కాని నా పాలిటికి మృత్యు దేవత వని యెఱుంగనైతినే! ఏమి నయగారములు! ఎట్టి ప్రణయసందేశము! హుఁ, బెబ్బులి కడుపున లేడిపిల్ల పుట్టునా మఱి?

అన్న— (మోకరించి) ప్రాణపతీ!

కృష్ణ— ఛీ భర్తృఘాతినీ! ఇట్టి మాయోపాయముచే నన్ను నిర్జింప నెంచిన నీ తండ్రికిని నీకును దగు శాస్తి యగునట్లు ఇదిగో యీ కరవాలముననే నీ శిరమ్ము సహస్రశకలములు గావించెదను. (కత్తి నెత్తును.)

తిమ్మరుసు— (పటాక్షేపమునఁ బ్రవేశించి) శాంతింపుము! వత్సా! శాంతింపుము!

కృష్ణ— (ఆశ్చర్యముతో) అప్పాజీ! ఏ మిది యిట్టి వేళ నరుదెంచితిరి!

తిమ్మ— తెలిపెదను వత్సా శాంతింపుము! స్త్రీహత్య మహాపాతకము గదా!

కృష్ణ— అప్పాజీ! దీనిని స్త్రీ యనుచున్నారా? నా ప్రాణములఁ దీయ నెంచిన నారీరూపమహామారి గాని!

అన్న— ప్రాణపతీ! దైవసాక్షిగా నే నేపాపము నెఱుంగను.

తిమ్మ— సత్యము. ఈమె వచించినది ముమ్మాటికి సత్యము.

కృష్ణ— అప్పాజీ!!

తిమ్మ— వత్సా! శాంతింపుము. నిజ మెప్పుడును నిలుకడమీఁదఁ గాని తెలియఁబడ జాలదు.

తే. నెమ్మనంబు ప్రశాంతిమై నెగడినపుడె
నిజము కల్లయు నరయఁగా నేర్చు నరుఁడు,
తేటనీటను గాక యుద్వేలజలధి
వీచికల లోనిరూపు గాన్పింపఁ గలదె?

కన్నతండ్రి యేమి, ఇంతటి దురంతమున కొడిగట్టి కన్నబిడ్డ కాఁపురమును గంగపాలొనరింప నెంచుట యేమి? ఈ విషయమున గజపతియు నిర్దోషియే.

కృష్ణ— అయిన నింక దోషి యెవరు?

తిమ్మ— అదియు నిపుడే తేలఁ గలదు.

(అన్నపూర్ణతో) బిడ్డా! ఈ రాత్రి ని న్నలంకరించినవా రెవరు?

అన్న— ఆర్యా! మా యన్న దాసి చండిక. నే నానందపారవశ్యమున నుండుటచే అది యేమి యలంకరించినదో కూడ నెఱుంగనైతిని.

తిమ్మ— వింటివా వత్సా? ఇపుడు స్పష్టమాయెను గదా ఆ వీరభద్రగజపతియే దీనికంతకును గారకుఁ డని! మొదటినుండియు నాతని ముఖవైఖరి నా కేమో యనుమానాస్పదముగానే యున్నది. అందులకే కదా నే నీ రాత్రి యప్రమత్తుఁడనై మీ శయనమందిరమునకు సమీపమున నుండుట!

కృష్ణ— (పశ్చాత్తాపముతో) దేవి! నా యవివేకమును మన్నింపుము. అమాయిక వగు నిన్ను అనరాని మాటలని నీ మనసు నొప్పించితిని.

అన్న— జీవితేశ్వరా! అనుగ్రహింపఁబడితిని.

కృష్ణ— మన ఏకస్వరమును నేఁడు అప్పాజీచే అనుగ్రహింపఁబడితిమి. (తిమ్మరుసు దిక్కు మొగంబై) అప్పాజీ!

తే. కోపమున సాధ్వి యిల్లాలి గొంతుఁ గోసి
ఘోరనారకకూపానఁ గూల నున్న
నన్ను వారించి కాపాడినాఁడ విట్లు;
నీ ఋణం బెట్లు తీర్చుకోనేర్తు? తండ్రి!

(ఇరువురును తిమ్మరుసునకు నమస్కరింతురు)

తిమ్మ— శీఘ్రమేవ సుపుత్రావాప్తి రస్తు! వత్సా! ఇంక నే నా దాసి చండికకుఁ దగు శాస్తి గావించెదను.

కృష్ణ— అవశ్యము.

(తిమ్మరుసు నిష్క్రమించును)

[తెర పడును]

13 వ. రంగము — విద్యానగరరాజవీథి

[ప్రవేశము—రామావధానులు, పేరిశాస్త్రి, చెఱియొక వైపుననుండి]

పేరి— ఓహో రామావధానులుగారా?

రామా— ఓహోహో పేరిశాస్త్రిగారా? ఏమి బహుకాలదర్శనము!

పేరి— నే నీమధ్య ఊరిలో లేను. ఇప్పుడే వచ్చుచున్నాను.

రామా— అలాగు చెప్పండి. ఎందుకు రాలేదా యనుకొన్నాను.

పేరి— ఎక్కడకు?

రామా— మన రాయలవారి యాస్థానమున కండీ!

పేరి— ఎందుకు?

రామా— రాయలవారికి కుమారుఁడు కలిగినాఁడు గాదు మఱి!

పేరి— అలాగా! ఎంత మంచివార్త! బ్రహ్మానంద మైనది.

రామా— కాదు మఱి!

పేరి— పిల్లవానికిఁ బే రేమి పెట్టిరి?

రామా— రంగరాయలు.

పేరి— మీ రక్కడనుండియే వచ్చుచున్నా రన్నమాట!

రామా— అవును బాబూ అవును. శ్రీవారు చేసిన సన్మానాలే యివన్నియు (అని, తన మూటవైపు చూపును)

పేరి— అక్కడి విశేషా లేమి?

రామా— పుత్రోత్సవసందర్భమున రాయలవారు శిల్పకళావిదులకుఁ గవిపండిత నటీనటగాయనీగాయకులకును గొప్ప గొప్ప సన్మానాలు చేసినారు.

పేరి— అది శ్రీవారి కెప్పుడు నున్నదే. అందులోఁ బుత్రోత్సవము గనుక మఱింత వైభవములో జరిపియుందురు.

రామా— వైభవ మన్న వైభవమా! ఆ ఆశుకవిత్వప్రదర్శనాలు, ఆ నసుస్యాపూరణాలు, ఆ పాటకచేరీలు, ఆ సన్మానాలు, అబ్బా ఒక టేమిటి! చూచితీరవలసినదే. తిమ్మరుసుమంత్రిశేఖరులకు నవరత్నఖచితమగు బంగారుతోడాలు రాయలవారు స్వయముగాఁ జేతులకుఁ దొడిగి ప్రత్యేకసన్మానము గావించినారు.

పేరి— మఱి అప్పాజిగారి చలువయేగా రాయలవారి యభ్యుదయమున కంతకుఁ గారణము!......అది సరే కాని, ఎంతసేపటికిని గళావిదులు, కవులు, పండితులు, గాయకులు—వీరి సంగతియే చెప్పెదరే! జ్యోతిషుకు లెవరును రాలేదా యేమి?

రామా— ఓహో మీరు జ్యోతిషుకులుగా మఱి! ఆమాట మఱచితిని. రా కేమి? ఎంతోమంది జ్యోతిశ్శాస్త్రవేత్తలు వచ్చినారు. రాయలవారి కుమారుని జాతకము చాల గొప్పగా నున్న దని యెంత ప్రశంసించినా రనుకొన్నారు! శ్రీవారు వారికిఁ గూడ గొప్ప సన్మానాలు చేసినారు.

పేరి— పిల్లవానిది అంత మంచి జాతక మన్నారేఁ! ఎప్పుడు పుట్టినాఁడు పిల్లవాఁడు?

రామా— నేఁటికిఁ బదునొకండు దినములు. అనఁగాఁ బోయిన యమావాస్య మంగళవారము సాయంకాలము నాలుగుగంటల కఁట!

పేరి— (వేళ్లు మడిచి లెక్కించి, తనలో) అమావాస్య...నాలుగు గంటలకు జననము ......లగ్నము మకర మైనది. శుక్రుఁ డాఱింట! కుజుఁ డేడింట! చంద్రుఁ డెనిమిదింట! రాహువు తొమ్మిదింట! లగ్నాధిపతి వ్యయము! (పెదవి విఱిచి) అన్నీ బాలారిష్టయోగాలు! అయినను నా కెందుకీ పిలువని పేరంటము?

రామా— ఏఁ, ఏమో దీర్ఘముగా ఆలోచించుచున్నారు! ఎట్లున్నది జాతకము?

పేరి— ఎట్లుండవలెనో అట్లున్నది. ఆస్థానజ్యోతిషులకంటె నా కేమి యెక్కువ తెలియును!

రామా— ఆఁ, ఎంతమాట! మీ ముందర వా రెంత? సమయానకు మీ రక్కడ లేక పోతిరే యని మే మందఱము ఎంత యనుకొన్నామో!

పేరి— మీ కందఱకు నాయందలి వాత్సల్య మట్టిది. వత్తునా మఱి?

రామా— మంచిది బాబూ (నిష్క్రమించును)

పేరి— నే నా సమయమున నక్కడ లేకపోవుటయే ఒకందుకు మే లయినది. రాయలవారు కుమారుని జాతకమునుగూర్చి నన్నుఁ బ్రశ్నించిన నేమి చెప్పవలయును? మాయమాటలు చెప్పిన నే తప్పు. ఉన్న దున్నట్లు చెప్పిన సంతోషింతురా? సన్మానింతురా?

(నిష్క్రమించును)

---

14 వ. రంగము — వీరభద్రుని మందిరము

[ప్రవేశము — వీరభద్రుఁడు]

వీర— ఔరా! ఆ తిమ్మరుసుమంత్రిపాతకుఁడు నాపాలిటికి యమునివలె దాపరించినాఁడే! అతఁ డనిన రాయల కెంత గౌరవమో! లేకున్న శయన మందిరమునఁ దాము భార్యతో వినోదకేళిం దేలు సమయంబున నాతఁ డెట్లు ప్రవేశింపఁ గలుగును? పాపము! ఆ చండికను జిత్రవధ గావించినాఁ డేఁట!

(పరిక్రమించి) నేను రాయలను అన్నపూర్ణను ఎడఁబాపుటకై ప్రయత్నింప, ఆ పాపిమంత్రిమూలమున నది విఫల మగుటయే కాక, వారికిఁ బుత్త్రుఁడు గూడఁ గలిగినాఁ డఁట! దుర్భరము! దుర్భరము!! ముందా తిమ్మరుసును దెగటార్చినం గాని నా కసి తీఱదు.

శా. ఎట్టో తప్పినఁ దప్పెఁ గాక యలనాఁ, డేమాయె? భల్లూకపుం
బట్టుం బట్టితిఁ, బోవనిత్తునె యిఁకన్ బైలోక మేమైన? నే
నట్టె రాయల పుత్త్రుఁ జంపి, యది యా యప్పాజి కంఠానకున్
జుట్టంబెట్టి, దవాగ్ని రేఁపెద; దహించుం బో యదే వైరులన్

ఇంక నే నిట నుండరాదు. మాఱువేషమునఁ బోయి రాయలకుఁ బరమాప్తుఁడనుగా మెలఁగుచుఁ దరుణము వేచియుండి నా పని కొనసాగించెదను. (కొంచె మాలోచించి) కాదు కాదు, నే నటకుఁ బోవనే రాదు. నన్ను గుర్తింతురేని, నాఁడు చండిక కయినదే నాకును గావచ్చును. కలఁడు గదా నా యంతరంగమిత్త్రుఁడు కరండకుఁడు! ఆతనినే యీ కార్యమునందు నియోగించెదను. ఇట్టి పనులయం దాతఁ డెంతయేని కుశలుఁడు. రాయలకుఁ బ్రియ మగునట్లు "మురహరుఁ" డను మాఱుపేరు పెట్టుకొని పోయి నా సంకల్పమును కొనసాగించుకొని రాగలఁడు.

(నిష్క్రమించును)

---

15 వ. రంగము — విద్యానగరరాజవీథి

[ప్రవేశము — పేరిశాస్త్రి, రామావధానులు, ఒకరి కొకరు ఎదురుగా]

రామా— విధివిలాస మెంత విచిత్ర మైన దండీ శాస్త్రిగారూ!

పేరి—ఏ మా విచిత్రము అవధానులుగారూ?

రామా— ఇంతకు మీ చెవినిఁ బడలే దన్నమాట!

పేరి— అ దేదో చెప్పినఁ గదా!

రామా— గండ మంటే కాదా గండము! జలగండము!!

పేరి— (ఆశ్చర్యముతో) ఎవరికి?

రామా— ఎవరికో అయితే నీ కెందుకు?

పేరి— అబ్బా! చంపక చెప్పండి యెవరికో.

రామా— మన రాయలవారి పుత్రునకే నండీ!

పేరి— ఆఁ! రాయలవారి పుత్రునకే! అయ్యో! ఎంతగ్రహచారము!! అంతఃపురములో నుండు కుఱ్ఱవానికి జలగండ మెట్లు సంభవించిన దండీ?

రామా— ఆఁ, పుర మేమి, అంతఃపుర మేమి? ఆ తరుణము వచ్చుసరికి......

పేరి— అసలుసంగతి వదలి యేమేమో............

రామా— వినండి మరి. రాజభవనము పెరటిలోని సరస్సునొద్దునఁ బిల్లవాఁడు బంతియాట యాడుకొనుచున్నాఁడట! ఆ యాటలో బంతి యెగిరి యా సరస్సులోఁ బడిన దఁట!

పేరి— దాసీజన మే మయినది?

రామా— అక్కడనే యున్నారు. వద్దు నాయనా యని వారు కేకలు పెట్టుచున్నను వినక — పసివాఁడు కాదు మరి — ఆటతమకములో వారి కందకుండఁ బరుగెత్తి ఆ బంతిని తీయఁ బోవుసరికి —— ఇం కే మున్నది —— జారి ఆ సరస్సులోఁ బడిపోయినాఁ డఁట! ....

పేరి— (చెవులు మూసికొని) నారాయణ! నారాయణ!!

రామా— విచారపడకండి. ఇంతకు గండము తప్పినదిలెండి.

పేరి— అబ్బా! ఎంత కలవరపెట్టినా రండీ మనస్సును!!

రామా— అందుకే విధివిలాస మన్నాను.

పేరి— సరే కాని, గండ మెట్లు తప్పినది?

రామా— దైవమువలననే.

పేరి— ఏ మాటయు సూటిగాఁ జెప్పరు గదా!

రామా— దైవమే ఆ మురహరుని రూపాన వచ్చి కాపాడినాఁ డండీ!

పేరి— మురహరుఁ డెవఁడు?

రామా— ఎక్కడనుండియో వచ్చి యిటీవలనే రాయలవారి కొలువులోఁ జేరిన సేవకుఁ డఁట! ఏదో పనిమీఁద ఆవేళకే అతఁ డక్కడకు వచ్చి, ఆ సంఘటనముఁ జూచి, గుభాలున సరస్సులో దూఁకి పిల్లవానిని బైకిఁ దీసి రక్షించినాఁ డఁట!

పేరి— ఎంతటి పుణ్యాజనుఁడు! నిజముగా దైవమే కుజ్జువానికై వాని నట్లు పంపియుండును.

రామా— సందేహమా?

పేరి— పోనిండు, ఇంతకు గండము గడచి కుజ్జువాఁడు బయటఁ బడినాఁడు. ఆకే అందఱకుఁ గావలసినది.

రామా— ఆయుష్యము గట్టిదైన గండా లేమి చేయు నండీ?

పేరి— అంతే లెండి?

రామా— మీ రేదో పనిమీఁదఁ బోవుచున్నట్టున్నారు?

పేరి— అవును, అవసరమైన పని యుండి.........—

రామా— సరే పొండు!

(ఇరువురు నిష్క్రమింతురు)

---

16 వ. రంగము — రాయల మందిరము

[రాయలు కూర్చుండి యుండును]

కృష్ణ— ఆహా ఏమి యా మురహారుని ప్రభుభక్తి! వినయసంపత్తి! సేవకుఁ డనిన నట్లు గదా యుండవలెను! మా రంగఁ డనిన నాతని కెంత ప్రేమ! ఒక్క నిముస మైనను వానినిఁ గ్రిందకు దింపఁడే! నిన్నటి జలగండమునుండి యాతఁడు తప్పింపకున్నఁ గుజ్జువాఁ డేమైయుండెడివాఁడో! ఇంతకు ఆ నారాయణుఁడే యీ మురహారుని రూపమున వచ్చి కుజ్జువానిని సంరక్షించియుండును. ఇంతటి గండము గడచి సుఖ ముగా యున్నందున నింకఁ జిరంజీవిని బట్టాభిషిక్తుని గావించి, ఆ వేడుకఁ జూచి యానందింప నభిలాష పొడముచున్నది.

[ప్రవేశము — మురహారుఁడు]

ముర— (వంగి వంగి) ప్రభూ! నమస్కారము.

కృష్ణ— వచ్చితివా మురహరా! కూర్చుండుము.

ముర— (కూర్చుండి) ప్రభువులు ఏదియో యోజించుచున్న ట్లున్నారు!

కృష్ణ—మా రంగనికిఁ బట్టాభిషేకముఁ జేయ సంకల్పము గలుగుచున్నది మురహరా!

ముర— (సంతోషమును నటించుచు) పట్టాభిషేకమా అబ్బాయిగారికి?

కృష్ణ— అవును మురహరా!

ముర— ఆహా! నేఁ డెంత సుదినము ప్రభూ! మా చిట్టి రంగయ్యతండ్రి సింహాసన మలంకరించినపుడు గదా మనకు బ్రహ్మానందము! మఱి శుభముహూర్త మెప్పు డని నిర్ణయించినారు ప్రభూ?

కృష్ణ—ఇదిగో అప్పాజీతో సంప్రతించి నిర్ణయించెదను. నీవు పోయి అప్పాజీ నొకమాఱు రమ్మంటి నని చెప్పుము.

ముర— చిత్తము (పోవుచుఁ దనలో) రాయలను నా వలలోఁ బడవేసికొనుట కిదియే మంచి తరుణము. (నిష్క్రమించును)

కృష్ణ— ఈ మురహరుఁ డెంత యోగ్యుఁడో! మా రంగనికిఁ బట్టాభిషేక మనినఁ దనకుఁ బట్టాభిషేక మైనట్టే పొంగిపోవుచున్నాడు. ఇంతటి విశ్వాసపాత్రుఁడు లభించుట నిజముగా అదృష్టము గదా!

[ప్రవేశము — తిమ్మరుసు]

ముర— (పొంచి యుండి వారి యుభయుల సంభాషణమును వినుచుండును)

కృష్ణ— (లేచి నమస్కరించును)

తిమ్మ— మనోఽభీష్టసిద్ధి రస్తు!

కృష్ణ— (సంతోషముతో) మీ యాశీర్వాదము నా సంకల్పమునకు నాందియే సుఁడీ!

తిమ్మ— నీ సంకల్ప మెయ్యది వత్సా?

కృష్ణ— మన రంగనికిఁ బట్టాభిషేకమును జేయ సంకల్పించితి నప్పాజీ!

తిమ్మ— పట్టాభిషేకమా?

కృష్ణ— అవు నప్పాజీ! ఏ మ ట్లన్నారు?

తిమ్మ—(నవ్వి) ఇంత పసితనమునఁ జిరంజీవినిఁ బట్టాభిషిక్తునిఁ గావించుటకు నీ వేమంత ముసలివాఁడ వైతివి? వయసు చెల్లిన నావంటివానికిఁ గలుగవలసిన సంకల్పము నీకుఁ గలిగినదే!

కృష్ణ—పసితన మైన నేమి? పేరునకుఁ గుఱ్ఱవాఁడు రా జైనను, రాజ్యభారమును వహించువారము మనమే కదా అప్పాజీ!

తిమ్మ—అది వాస్తవమే. కాని, యీ విషయమున ప్రజ లేమని భావింతురో మఱి!

కృష్ణ—ఇందుఁ బ్రజల కేమి నిమిత్తము? నా కుమారుని పట్టాభిషేకమును నిర్ణయించువారు ప్రజలా?

తిమ్మ—నిర్ణయించువా రని కాదు...కాని సామ్రాజ్య మనినఁ బ్రజలు గాక మ ఱెవ్వరు? ప్రజాభిప్రాయమునుగూడఁ బాటించుట పురోభివృద్ధికి మార్గము గాదా మఱి!

కృష్ణ—అటు లైన నా కుమారునిఁ బట్టాభిషిక్తునిఁ గావించుట కైనను నాకు స్వాతంత్ర్యము లే దన్నమాట!

తిమ్మ—అయ్యో! లే కేమి వత్సా! అది గాదు నే నన్నది. ప్రజానురక్తియే రాజునకు బలము గావున, ఈ విషయమున దూరాలోచన చేయవలసియుండు ననీ.

కృష్ణ—పోనిండు, ఇందుఁ బ్రజానురక్తికి భంగకర మైన దే మున్నది?

తిమ్మ—భంగకర మని కాదు నే ననుట.

కృష్ణ—మఱి మీ సంకోచమునకుఁ గారణము?

తిమ్మ—మీ వంశమున ఈవఱకు నేనాఁడును లేని యీ నూతన విధానమువలనఁ బ్రజల కెట్టి తలంపు గలుగునో యని నా సంకోచము. అంతే.

కృష్ణ—అటు లైన మా యన్నమాత్రము తన కుమారుని ఎనిమిదవయేటనే పట్టాభిషిక్తునిఁ గావింపఁ దలంపలేదా?

తిమ్మ—అది నెఱవేఱినదా మఱి? యుక్తవయస్కుఁడ వగు నీ వుండఁగాఁ బసివాఁడు తగఁ డనియే కదా నాఁడు నిన్నుఁ బట్టాభిషిక్తునిఁ గావించితిని! అదిగాక, ఆ సందర్భము వేఱు వత్సా!

కృష్ణ—మఱి యీ సందర్భమును వేఱే.

తిమ్మ—ఎట్లు?

కృష్ణ— ఆదినుండియు నా యభ్యుదయమున కంతకును మీరే కదా కారకు లప్పాజీ! నావలెనే కుమారుఁడును మీచే రక్షితుఁ డైనచో మహోన్నతికి రాఁగల డని నా యాశయము.

మఱి మీకా వార్ధకము పైకొన్నది. ఇపు డన్ననో చిరంజీవి పట్టాభిషేకోత్సవమును జూచి మీరును ఆనందింపఁ గలుగుదురు. దీనికిఁ బ్రజలుమాత్ర మేల యంగీకరింపరు? ఎందు కామోదింపరు?

తిమ్మ— (చిఱునవ్వు నవ్వి) అదియా నీ యాశయము! (కొంచె మాలోచించి) శుభము. అట్లే కానిమ్ము, నీ యభిలాషయే నా యభిలాషయు.

కృష్ణ— మఱి మీ రొక శుభముహూర్తమును నిర్ణయించి, పట్టాభిషేకమునకు వలయు సన్నాహము లొనర్పుఁడు.

తిమ్మ— అవశ్య మట్లే యొనర్చెదను. నీ విలోపలఁ గళింగమున కాహ్వానపత్త్రిక లంపుము.

కృష్ణ— అలాగే.

తిమ్మ— (నిష్క్రమించును)

కృష్ణ— (తనలో) ఏ మిది! కుమారుని పట్టాభిషేక మనిన నెంతో యానందింప వలసిన యప్పాజి......నేఁ డిట్లు......విముఖతఁ జూపుట కేమి హేతువో! నే నింతగా నచ్చఁ జెప్పి యొప్పింపవలసివచ్చెనే!

మురహరుఁడు— (చాటుననుండి యీవలకు వచ్చి, తనలో) నా పాచిక పాఱుట కిదియే మంచి తరుణము. (ప్రకాశముగా) ప్రభూ! శుభముహూర్త మెప్పు డని నిశ్చయించినారు అప్పాజిగారు?

కృష్ణ— (విసువుతో) నీ వొకఁడవు వెఱ్ఱివాఁడవు.

ముర— (బిక్కమొగముతో) ఏమి ప్రభూ అ ట్లనుచున్నారు? అప్పాజిగా రేమైన అభ్యంతరము చెప్పిరా?

కృష్ణ— అభ్యంతరము గాదు. ఇంత పసితనమునఁ గుమారునిఁ బట్టాభిషిక్తునిఁ గావించినచోఁ బ్రజ లేమని భావింతురో యని ఆయన సంకోచము.

ముర— సంకోచమా? అ ట్లయిన, మనుమని పట్టాభిషేకోత్సవమును జూడ నుత్సహించి అప్పాజిగా రే యిట్లు సంకల్పించినా రని ప్రకటింపుఁడు. అపుడు ప్రజ లందఱు తప్పక జోహా రొనర్చితీరుదురుగా!

కృష్ణ— (సాలోచనముగాఁ దల పంకించుచు) అవును, అప్పాజియందుఁ బ్రజల కట్టి భక్తివిశ్వాసములే కలవు.

మురా— అప్పాజిగారి కుమారునివలె అబ్బాయిగారు గూడ ఇప్పుడే యుక్తవయస్కుఁడు గావలె నన్న నేలాగు మఱి? అయినను...—తగినంత కారణము లేనిదే......అప్పాజిగారు...ఏదియు ననరు. వారి హృదయ మతిగూఢము. వెఱ్ఱిబాగులవాఁడను నా కేమి తెలియును? అదంతయుఁ దమకే తెలియవలె మఱి,

కృష్ణ— (తల పంకించుచు, నేదియో దీర్ఘాలోచన చేయుచుండును)

మురా— ప్రభువు లేదో......ఆలోచనలో నున్న ట్లున్నారు. నే నింకఁ బోయెదను.

కృష్ణ— ఏమియు లేదు. కూర్చుండుము.

మురా— ఇంతకు మఱి శుభముహూర్తమును నిర్ణయించినారా ప్రభూ?

కృష్ణ— ఆ, నిర్ణయించినట్టే.

మురా— న ట్టనుచున్నారే?

కృష్ణ— జ్యోతిషులతో సంప్రతించి నిర్ణయించెద నన్నారు అప్పాజి.

మురా— (సంతోషమును నటించుచు) అమ్మయ్యా! ఇప్పటికిఁ గుదుటఁబడినది నా మనస్సు. ఇంక అప్పాజిగారి యింటికిఁ బోయి అబ్బాయిగారి కీ సంతోష వార్త చెప్పి వచ్చెదను.

కృష్ణ— ఏమీ, కుఱ్ఱవాఁడు అప్పాజి యింట నున్నాఁడా?

మురా— అవును ప్రభూ!

కృష్ణ— ఎవరు తీసికొనిపోయిరి?

మురా— ఎవ రేల తీసికొనిపోవలెను ప్రభూ! వారు సర్వతంత్రస్వతంత్రులు.

కృష్ణ— అప్పాజియే తీసికొనిపోయెనా?

మురా— చిత్తము. అబ్బాయిగా రనిన అప్పాజిగారి కెంత వాత్సల్యమో! మఱి కొన్నాళ్ళనుండి వారు అబ్బాయిగారిని విడియుండుటయే లేదు.

కృష్ణ— మంచిది. కుఱ్ఱవానితోఁ గూడ దేవినిఁ జూడఁ గోరుచున్నాను. మురహరా! నీవు పోయి కుఱ్ఱవానినిఁ దీసికొని రమ్ము. నీ వేమియుఁ బట్టాభిషేకవార్తఁ దెలుప నక్కఱ లేదు.

మురా— చిత్త మట్లే. (పోవుచుఁ దనలో) తిమ్మరుసునెడల రాయల కనుమాన బీజమును నాటితిని. ఇంక నది మహావృక్ష మై త్వరలోనే ఫలింపఁ గలదు.

(నిష్క్రమించును)

కృష్ణ— (ఆలోచనమగ్నుఁడై యిటు నటు తిరుగుచు) ఈ మురహరుఁ డనినట్లు..... ప్రజలకంటె నాయందుకంటె అప్పాజియందే భక్తివిశ్వాసములు మెండు ... అప్పాజియుఁ బ్రజానురక్తినే యెక్కువగాఁ బాటించుచున్నాఁడు!... ఇటు ప్రజాభిప్రాయము! ఇటు అప్పాజి యంగీకారము!..... నా కింక స్వాతంత్ర్యమే లేదుగా!

మురహరుఁ డనినట్లు...తనయంత కారణము లేనిచే అప్పాజి యేదియు ననఁడు...ఆయన హృదయము మతిగూఢము... మా రంగఁడా పసివాఁడు... అప్పాజి కుమారుఁడా యుక్తవయస్కుఁడు, తండ్రివలెనే ప్రతిభాశాలి, సర్వజనాదరపాత్రుఁడు!...అప్పాజియో సర్వతంత్రస్వతంత్రుఁడు!

కొన్నాళ్ళనుండి...ఏటికో మఱి......అప్పాజి ముఖమున...ఏమో ఆందోళనము పొడసూపుచున్నదే!

[వీథిలో బిచ్చగాని పాట]

(8) గేయము

కృష్ణ— (పాట నాలించి, ఆశ్చర్యముతో) ఏమి యీ యుపశ్రుతి! (ఎడమ కన్ను అదరుట నటించి) ఏమిది నా యెడమక న్నేటికో అదరుచున్నదే! (గుండెలు తడవికొనుచు) ఛీ! ఊఱక నా కేటి కీ వ్యాకులత? పట్టాభిషేకసన్నాహమును జూచుకోవలెను. ఓహో మఱచితిని, కళింగమున కాహ్వానపత్త్రిక నంపవలెను గదా!

(నిష్క్రమించును.)

17వ. రంగము—తిమ్మరుసు మందిరము.

[తిమ్మరుసు కామానాయకుఁడును గూర్చుండి యుందురు.]

కామా— ఆర్యా! ఆ మురహరుఁ డెవ్వఁడై యుండు నని మీ యూహ?

తిమ్మ— ఆతని వైఖరిఁ బరికింపఁగా నెవ్వఁడో మాయావిగాఁ గన్పట్టుచున్నాఁడు.

కామా— మహారాజున కాతనియం దంత దృఢవిశ్వాస మెట్లు కలిగెనో?

తిమ్మ— అంత వినయవిధేయతలు చూపువానిపై విశ్వాసము కుదురుటలో ఆశ్చర్య మే మున్నది? అదిగాక, ఆతఁ డెంత మాయావియో రాయ లంత యమాయికుఁడు.

కామా— ఆతఁ డెంతటి మాయావి యైన నేమి? మన మింతమంది యుండఁగా ఆతఁ డేమి చేయఁగలఁడు?

తిమ్మ— ఎంత వెఱ్ఱివాడవు! త్రాఁచుపాముతోఁ జెల్లాట మేనాఁటికేని యనర్థకమే కదా!

కామా— పోనీ యాతని విషయమై మన మే మహారాజుతో నేల హెచ్చరింపరాదు?

తిమ్మ— హెచ్చరించుట కాతనియం దేమి దోషము బయలుపడిన దని? మొన్నఁటి జలగండమునుండి కుమారుని రక్షించినప్పటినుండి రాయల కాతఁడు మరీ యాంతరంగికుఁడుగా నేర్పడినాఁడు. ఆతనిపై నిఁక మాట పడనిచ్చునా రాయలు?

కామా— ఈ కపటవర్తనమువలన ఆతనికిఁ గలుగు ప్రయోజన మేమో?

తిమ్మ— ఇది యంతయు ఆ వీరభద్రుని దుస్తంత్ర మైయుండు నేమో యని తోఁచు చున్నది.

కామా— ఆతని దుస్తంత్ర మంతయు నాఁటిరాత్రి చండిక మూలమున బయలు పడనేపడినదిగా! ఇంకను సిగ్గు లేక యాతఁ డేమి తలపెట్టిన నేమి ఫలము?

తిమ్మ— అట్లు గాదు, ఆనాఁడు తన పన్నుగడ విఫల మైనది గావుననే మఱిం కే దైనఁ బెద్దయెత్తు ఎత్తియుండవచ్చును. ఈ మురహరుని కూటమి తుద కేవిధముగాఁ బరిణమించునో యని నానాఁటికి నా యంతరాత్మ కేటికో చెప్ప రాని యాందోళనము కలుగుచున్నది.

కామా— అటు లయిన మన కిపుడు కర్తవ్యము?

తిమ్మ— ఏ మున్నది? జాగరూకుల మై యుండుటయే. అంతకన్న మన మిపుడు చేయఁదగిన దేమియు లేదు.

కామా— మహారాజు బుద్ధి నేఁ డిట్లు ఎందుకు అస్తవ్యస్త మైనదో?

తిమ్మ— ఇం దాశ్చర్య మే మున్నది?

తే. కానికాలంబు సంప్రాప్త మైననాఁడు
నూయలోఁ బడు నెంత ధీమంతుఁడేని

కనకమృగరూపమునకు ముగ్ధతను జెంది
వంచితుఁడు కాఁడె జానకీవల్లభుండె!

కానీ దైవ మున్నాఁడు. పట్టాభిషేకసమయము సమీపించుచున్నది. వలయు సన్నాహము లొనర్పవలెను. రమ్ము పోదము.

(నిష్క్రమింతురు)

---

18 వ. రంగము — అన్నపూర్ణాదేవి మందిరము

[ప్రవేశము — అన్నపూర్ణ, కుమారుఁడు రంగరాయలు, చెలికత్తె మాధురియు]

అన్న— (కుమారు నలంకరించుచు మెడలోఁ బులిగోరుపతకము వేయును)

(9) గేయము

మాధు— అమ్మా! చూడుము, ఇప్పు డచ్చముగఁ దండ్రివలెనే యున్నాఁడు!

రంగ— అమ్మా! నడుమునకుఁ గత్తి కట్టలే దేమే?

అన్న— ఇప్పు డెందులకు నాయనా? పెద్దవాఁడ వైనతర్వాతఁ గట్టుకొందువు గానిలే.

రంగ— ఎప్పుడు? నాన్నతోఁ గూడ యుద్ధానికి పోయేటప్పుడా?

అన్న— (ముద్దు పెట్టుకొని) నను గన్న తండ్రీ! నీ కిప్పటినుండియు యుద్ధప్రసంగము లెందు కోయీ?

మాధు— సింహముకడుపున జింకపిల్ల పుట్టునా మఱి?

[ప్రవేశము — రాయలు మురహరునితో]

మాధు— అమ్మా! అరుగో మహారాజగారు!

అన్న— (సంతోషముతో నెదు రేఁగి) నాథా! ఇదిగో అప్పాజిగారి యాశీర్వాదఫలము! (అని పిల్లవానిని రాయల చేతి కిచ్చును)

కృష్ణ— (ఎత్తుకొని ముద్దాడి) రంగా! నీ కొక మంచి మాట చెప్పనా?

రంగ— ఏం మాట నాన్నా ?

కృష్ణ— చెప్పు మంటావా ?

రంగ— చెప్పు మఱి !

కృష్ణ— నిన్నుఁ జూడటానికి మీ తాతయ్య మామయ్య వస్తున్నారు.

అన్న— (సంతోషముతో) నిజముగానా ?

రంగ— మామయ్యా ? ఇక్కడే యున్నాఁడుగా ?

కృష్ణ— ఎక్కడ ?

రంగ— ఇడుగో (అని, మురహరునిఁ జూపును)

కృష్ణ— ఈతని పేరు మామయ్య యని పెట్టుకొన్నావా యేమి? బాగుగా నున్నది!
(పిల్లవానిని మురహరుని చేతి కిచ్చును)

ముర— (సంతోషమును నటించుచు) రా నాయనా రా! అప్పాజిగారి ఆశీ
ర్వాదఫలము !

కృష్ణ— మొన్నఁటి జలగండమునుండి రక్షించి కుఱ్ఱవానికి నీవు మఱి ప్రాణదాత
వైతివిగా !

ముర— అదియు అప్పాజిగారి యాశీర్వాదఫలితమే !

అన్న— నాథా ! నిజముగా మా తండ్రి యిటకు వత్తు నని కబు రంపిరా ?

కృష్ణ—లేదు. నేనే వారి కాహ్వాన మంపితిని.

అన్న— ఎందుకు ?

కృష్ణ— మన రంగనికిఁ బట్టాభిషేకముఁ జేయ సంకల్పించి.

అన్న— (ఆశ్చర్యముతో) పట్టాభిషేకమా ?

కృష్ణ— ఏ మట్లు నివ్వెఱపడెదవు ?

అన్న— ఇంత చిఱుతప్రాయముననా ?

కృష్ణ— అయిన నేమి ?

అన్న— అప్పాజిగారితో సంప్రతించితిరా ?

కృష్ణ— వెఱ్ఱిదానా ! అప్పాజితో సంప్రతింపక యే నిర్ణయింతు ననుకొంటివా ?
అప్పాజి మన పాలిటికిఁ బరమవైరి గదా !

అన్న— (చెవులు మూసికొని) అమంగళము ప్రతిహత మగుఁ గాక! అమంగళము ప్రతిహత మగుఁ గాక!

కృష్ణ— దేవీ! ఏటి కిట్లు భీతిల్లెదవు?

అన్న— నాథా! అదేమో నేఁడు మీ నోట అమంగళవాక్యము వెలువడినది.

కృష్ణ— నే నిపు డేమన్నాను?

అన్న— అప్పాజీ మన పాలిటికిఁ బరమవైరి గదా యని యంటిరి.

కృష్ణ— కార్యభారముచే మనస్సు మనస్సులో లేనందున న ట్లంటిని గాఁబోలు! జేలా! దీని కింత కంగారా?

మురహ— (తనలో) శెభాస్! నా మిత్రుఁడు వీరభద్రుని సంకల్పమున కిది యెంతయు శుభసూచన.

కృష్ణ— దేవీ! నీ కీ శుభవార్త దెలుపుటకే వచ్చితిని. మంత్రివర్గము నాకై యెదురు చూచుచుండును. నే నిఁకఁ బోవలెను.

మురహ— (తనలో) ఈ రాత్రియే నా మిత్రుని సంకల్పము కొనసాగించెదఁ గాక!

కృష్ణ— మురహరా! రమ్ము పోదము.

మురహ— చిత్తము.

(మురహరునితో రాయలు నిష్క్రమించును)

అన్న— (ఆనందముతోఁ గుమారుని దగ్గఱకుఁ దీసికొని)

(10) గేయము

మాధు— నాయనా! నీవు పట్టాభిషిక్తుఁడ వైతే నా కేమిస్తావ్?

రంగ— నీ కేమి కావా లంటే యది.

అన్న— మఱి నాకో?

రంగ— నే నిచ్చే దేమిటే? అంతా నీదేగా!

అన్న— నా కన్నతండ్రీ!

(ముద్దాడుచు నిష్క్రమింతురు.)

---

19 వ. రంగము—అన్నపూర్ణాదేవి శయనమందిరము

[అన్నపూర్ణాదేవి శయ్యకుఁ బ్రక్క నుండు వేఱొక పాన్పుపైఁ గుమారుఁడు రంగరాయలు నిద్రించుచుండును. మురహారుఁడు నల్లని ముసుఁగు వేసికొని, బొడ్డులోఁ జిన్నకత్తితో బెదరుచూపులు చూచుచు వచ్చి, పిల్లవానిని ఎత్తుకొని పరుగిడి పోవును.]

(తెర పడును)

---

20 వ. రంగము — పేరిశాస్త్రి గృహము

[పేరిశాస్త్రి కూర్చుండి ఏదో జాతకముఁ బరిశీలించుచుండును]

పేరి— అబ్బా! యీ జ్యోతిషపువృత్తికంటెఁ జాకువృత్తి లేదు కదా! ఏవో పాడు జాతకాలు తెచ్చి యోగాలు చెప్పు మందురు. జాతకము బాగుగా నుండలేదనినఁ గష్టము తోఁచును; పోనీ బాగుగా నున్న దని చెప్పుదుమా, చెప్పినట్లు జరగకపోయినఁ బరిహాసింతురు; ఎటు చెప్పినను బాధయే.

(తెరలోఁ బెద్ద కలకలము)

(తెరలో) అయ్యో అయ్యో ఎంత ఘోరము! ఎంత దారుణము!!

పేరి— (ఆలకించి) ఏ మది? పాపము ఎవరి కేమి మూడినదో! (ఎదుటఁ జూచి) జనులు గుంపులు గుంపులుగాఁ బరుగెత్తుచున్నారే!

రామావధానులు— (పరుగుపరుగున వచ్చి) అయ్యో అయ్యో! ఎంత ఘోరము! ఎంత దారుణము పేరిశాస్త్రిగారూ!

పేరి— (ఆత్రముతో) ఏ మది రామావధాన్లుగారూ?

రామా— ఏమి చెప్పను? మన రాయలవారి కుమారుని ఎవరో యర్ధరాత్రమున హత్య గావించినారఁట! ఊరంతయు అట్టుడికినట్టు ఉడికిపోవుచున్నది.

పేరి— (అదరిపడి) ఆఁ ఆఁ హత్యయే? రాయలవారి కుమారునే? ఎంత మాట! పెళ్లిగాఁ బట్టాభిషేకము దలపెట్టఁగా ఈలా గయినదా? ఆ బేండ్లయినను నిండలేదు పాపము! ఎవ్వఁడో ఆ ఘాతకుఁడు?

రామా— ఎవ్వఁడైన నేమి ఇంత జరిగిన తర్వాత? దర్యాప్తు చేయుచున్నా రఁట!

వేరి— పాప పెట్టి గ్రహచారమండి!

రామా— గ్రహచార మనఁగా జ్ఞాపకము వచ్చినది, శాస్త్రిగారూ! ఆనాఁడు నామకరణమప్పుడు జ్యోతిషు లందఱు పిల్లవాని జాతక మఖండముగా నున్న దని యెంత పొగడినారే! ఇ దేమి యీలాగున జరిగినది మఱి?

వేరి— అదేనండి యీ జ్యోతిషములో వచ్చిన చిక్కు. ఉన్న దున్నట్టు చెప్పిన నెవ్వరైనను సంతోషింతురా? అందులో మహారాజుగారి కుమారుని విషయ మునఁ జెప్పుట యెట్లు? నేను ఆనాఁడే అనుకొన్నాను కుఱ్ఱవాఁడు దక్కఁ డని అయినను ఇ యక్లలము నే నెందు కనవలె నని యూరకున్నాను.

రామా— అవును మీ రప్పుడే ఏదో దీర్ఘముగా ఆలోచించి పెదవి విఱిచినారు. నాకు అంత యర్థమైనది గా దప్పుడు.

వేరి— మనము పోయి పాప మొకమారు చూచి వత్తము పదండి!

రామా— ఆలాగే. (నిష్క్రమింతురు)

---

21 వ. రంగము — తిమ్మరుసు మందిరము

[ప్రవేశము — తిమ్మరుసు]

తిమ్మ— (విచారముతో) అక్కటా! నే ననుమానించినట్లే యైనది. ఏనాఁ డా మురహారుఁ డిందుఁ గా లిడినాఁడో యా నాఁడే నా గుండెలలో రాయి పడినది. ఈ ఘోరహత్యకు...అతఁడే కారకుఁ డై యుండవలెను. ఎంత యోజించి నను...ఈ విషయమున నా మనస్సు ...పటికో యాతనిమీఁదికే పోవు చున్నది. కాని తగినంత నిదర్శన మేదియుఁ గనఁబడనప్పుడు నే నేలాగున నిరూపింపఁగలను?

(పరిక్రమించి) ఆహా కాలవైపరీత్యము! నాఁడు తిప్పాంబ విషముఁ బెట్టఁ జూచినపుడును, వీరనృసింహరాయలు కనులు దీయింప నెంచినపుడును రాయ లను గాపాడఁ గలిగితినే. కాని, ఈనాఁడు రాయల కుమారుని రక్షింపలేక పోతినే! పట్టాభిషేకమహోత్సవ మేమి! ఈ దారుణ మారణ మేమి! ఎంత

యోదార్చిననను ఈ నూతనపుత్రశోకమువలనఁ బాపము ఆ దంపతుల కూఱ టయే కలుగకున్నది. ఏమి చేయుదును ?

ఇంతకు ఈశ్వరేచ్ఛ బలీయము! కాకున్న, రాయల కా మంత్రహరునియం దంత దృఢవిశ్వాస మేల కలుగవలెను? ఏమి చెప్పఁ జూచినను ఆతనిపై మాట పడనీయఁడే! ఒక్క తుణ మైనను ఆతని వీడి యుండలేఁడే! ... నా ప్రజ్ఞాబల మంతయుఁ గడకు ఆ మాయావిమూలమున నిరర్థక మైపోయినది గదా!

తే. కాలగతి యక్కటా! ప్రతికూల మైన
సాగివచ్చునె నరుని ప్రజ్ఞాబలంబు?
త్రిజగదారాధ్యుఁ డై మింటఁ దేజరిల్లు
రవియె నిస్తేజుఁ డౌఁ గాదె రాహువశత!

ఆ మాయావి యింకను ఏమి యనర్థములు తెచ్చిపెట్ట నున్నాఁడో! ఎట్ల యినను వాని నిటనుండి పాఱఁదోలకుండిన రాయలకెనియు క్షేమము లేదు. దీని కేదేని యుపాయ మాలోచించెదఁ గాక!

(నిష్క్రమించును)

---

22 వ. రంగము — అన్నపూర్ణాదేవి మందిరము

[ప్రవేశము — అన్నపూర్ణ, మాధురి]

అన్న— (దుఃఖముతోఁ జాన్పుపైఁ జేరఁబడి)

(11) గేయము

హా హతవిధీ! ఎంతలో నెంత చేసితివి!

మాధు— అమ్మా! ఊఱడిల్లుము. కడచినదానికై వగచి యేమి ఫలము? ఇంతకుఁ గానిదానార్థ మి ట్లున్నది.

అన్న—

శా. అమ్మాయిడ్కిన్ నినుఁ బట్టి సట్టనడురే యా పాపి హింసించుచో
"అమ్మా అయ్య"యటంచుఁ జీరి యపుడెం తల్లాడినావో కదా!
చుమ్మల్వాతెడు నాదుగర్భ మెటు సైఁచున్? నీదుపట్టాభిషే
క మ్మారీతిగఁ దెల్లవాఱ విధికిన్ గన్ గుట్టనే పుత్త్రికా!

అంటినఁ గందిపోవు నీ కుసుమకోమలదేహము నట్లు హింసించుటకు అ పాపాత్మునిచేతు లెట్లాడెనో కదా! మందహాసచంద్రికలు గాయు నీ ముఖ చంద్రుని నే నిం కెన్నఁడు చూతునురా తండ్రీ;

మాధు— అమ్మా! అర్ధరాత్రమునఁ గూడ నిద్దుర లేకుండ నీ విట్లు విలపించుచుండిన నీ దేహమున కేమి యస్వస్థత గలుగునో! ఇంక లోనికి వచ్చి పరుండుము తల్లీ!

అన్న— రంగా రంగా! ఎక్కడ నున్నావురా తండ్రీ! రాజాధిరాజకుమారుఁడ వై పుట్టి కడ కెట్టి ఘోరదుర్మరణముపా లైతివిరా నాయనా!

మాధు— అయ్యో వెఱ్ఱితల్లీ! ఆయువు దీఱినప్పు డైశ్వర్య మేమి చేయఁగలదు?

అన్న—

తే. నిన్నగాక మొన్న జన్మించినావు
ముద్దుముచ్చట లెవ్వియు ముగియలేదు
ఎంత పాపంబురా తండ్రి! యింతలోనె
నీకు నూరేండ్లు నిండెను గా కుమార!

మాధు— అమ్మా! నీ విట్లూఱక యడలుచుండిన మహారాజుగారి స్థితి యేమి కాఁ? ఊఱడిల్లుము తల్లీ యూఱడిల్లుము!

అన్న— నే నెట్లూఱడిల్లఁ గలనే మాధురీ? ఈ గర్భశోకము నెట్లు భరింతునే?

(మూర్ఛిల్లును)

మాధు— అయ్యో దేవి మూర్ఛిల్లినదే! ఏమి గతి? సమయమునకు మహారాజుగా రైనను దగ్గఱ లేరే?

(విచారించుచుండును)

[ప్రవేశము — రాయలు దూరముగా]

కృష్ణ— (దుఃఖముతో)

తే. స్వాంత మావంతయేని విశ్రాంతి గనదు,
నెవ్వగం జేసి కంటికిన్ నిదుర రాదు,
కన్ను మూసినఁ దనయుఁడే కానిపించు,
అక్కటా! యెంత దైవోపహతుఁడ నైతి!

ఆహో నా సంకల్ప మంతయు నెంతలో నెట్లయినది! నే నెంత మంద భాగ్యుఁడనో! నేఁటితో నా యాశ లన్నియు నడుగంటినవి గదా!

శా. రారాజుల్ పడిగాపు లై కొలువ, వీరారాతివారంబు కై
వారంబుల్ పచరింప, మద్యశము విద్వాంసుల్ కవీశాను లిం
పారన్ సన్నుతి సేయఁ, బొల్చు ననుఁ గట్టా! నేఁటి కీరీతి దు
ర్వారంబైన దురంతచింతలఁ దపింపం జేసితే దైవమా!

అక్కటా! దేవి దుఃఖముఁ జూచినఁ గడుపు మఱింత తఱుగుకొనిపోవు చున్నది. నే నేమని యూఱడింతును?

అన్న— (మూర్ఛ దెలిసి) నాఁడే ప్రాణేశ్వరు ఖడ్గమునకు బలి యైయుండిన ఈ గర్భశోకము ననుభవింపకపోదునే।

కృష్ణ— (వినుట నటించి) అబ్బా! వజ్రపాతము గదా యీ మాట!

మాధు— (ఎదుటఁ జూచి) అమ్మా! అదుగో మహారాజుగారు.

అన్న— (లేచి యెదు రేఁగి) నాథా! (అని, మీఁది కొఱగును)

కృష్ణ— (దుఃఖముతో) దేవీ! (అని పట్టుకొనును)

అన్న— నే నెంత పాపముఁ జేసితిని నాథా! (వెక్కి వెక్కి యేడ్చును)

కృష్ణ— దేవీ! మన మిర్వురమును ఇందు సమానభాగులమే. అట్టి పుత్రరత్నము మన కెట్లు దక్కును? "సుకృతీ గతాయుః", ఇట్లు పొగిలి పొగిలి యేమి చేయఁగలము? నాకుమాత్ర మూఱట గలదా? ధైర్యము వహింపుము.

అన్న— అయ్యో నా ముద్దులపట్టినిఁ జూడకుండ నే నిం కెట్లు మనఁగలను?

కృష్ణ—

మ. కలికీ! యరాజకం బెంచుమా యింక; ఇటుల్ కన్నీరు
మున్నీరుగా
విలపింపన్ ఫల మేమి? ప్రాణులకు నుర్విన్ దేహబంధంబు ని
శ్చలమే? అల్లదె వాహినిం బడిన కాష్ఠ వ్రాతమ ట్లొక్కచోఁ
గలియున్ బాయును; దీని కింత వగవంగాఁ జెల్లునే ధీయుతుల్?

దేవి! ఆ పుత్త్రఘాతకుని జాడఁ గనిపట్టుటకై మన మురహరుని నియమించితిని. పట్టుపడినతోడనే వానినిఁ జిత్రవధ గావించి నీకు మనశ్శాంతినిఁ గలుగఁ జేసెదను. నీ వింక లోని కేఁగి పరుండుము.

అన్న— అయ్యో నాథా! ఆ ఘాతకునిఁ జంపినంతమాత్రాన మన కుఱ్ఱవాఁడు లేచి వచ్చునా?

కృష్ణ— అట్లు గాదు. దండనార్హుల దండింపకుండుట రాజధర్మము గాదు.
మాధురీ! దేవినిఁ గొంపొమ్ము.

మాధు— చిత్త మట్లే.

(అన్నపూర్ణతో నిష్క్రమించును)

కృష్ణ— (పోఁజోవును)

[ప్రవేశము — ఎదురుగా మురహారుఁడు నగల బరణితో]

కృష్ణ— (ఆత్రముతో) పట్టుపడెనా పుత్రఘాతకుఁడు మురహరా?

ముర— (ఖిన్నవదనుఁడై మిన్నకుండును)

కృష్ణ— పలుక వేమి? పట్టుపడెనా లేదా?

ముర— (హీనస్వరముతో) చిత్తము పట్టుపడినాఁడు.

కృష్ణ— (ఆత్రములో) ఎవఁడు వాఁడు?

ముర— (ఊర కుండును.)

కృష్ణ— (కోపముతో) చెప్ప వేమి?

ముర— చెప్పుటకు నో రాడకున్నది ప్రభూ!

కృష్ణ— సందేహ మేటికి? త్వరగాఁ జెప్పుము!

ముర— ప్రభూ! క్షమింపుఁడు.

కృష్ణ— (కోపముతో) ఎవరిని క్షమించుట? చెప్పెదవా లేదా?

ముర— ప్రభూ!

కృష్ణ— నీ కేమైన మతి పోయినదా?

ముర— లేదు ప్రభూ!

కృష్ణ— లేకున్నఁ జెప్ప వేమి? ఆ ఘాతకుఁడు నీ కేమైనఁ గావలసినవాఁడా?

ముర—హరిహరీ! ఎంత మాట!!

కృష్ణ— ఇంతకుఁ జెప్పెదవా లేదా?

ముర— మనకు సన్నిహితులే ప్రభూ!

కృష్ణ— (ఆశ్చర్యముతో) సన్నిహితులా?

ముర— సచివోత్తములు గూడ.

కృష్ణ— సచివోత్తములు! అనఁగా?

ముర— (మిన్నకుండును)

కృష్ణ— చెప్ప వేమి?

ముర— అ...ప్పా...జిగారు.

కృష్ణ— (నివ్వెఱపడి) ఆఁ అప్పాజి! అప్పాజి!! (కూలఁబడి) అప్పాజీ!!! నే నమ్మఁజాలను. నమ్మఁ జాలను. అప్పాజి యేమి? ఇట్టి దారుణకృత్యమునకు కొడిగట్టుట యేమి? మురహరా! నీవు భ్రమపడుచున్నావు.

ముర— ఎంత మాట ప్రభూ! మీ ర ట్లనుకొనుట సహజమే. నేనును దొలుత నట్లే యనుకొంటిని.

కృష్ణ— ఆఁ, ఏమి యీ వైపరీత్యము!

ముర— వైపరీత్యమే మఱి. (చేతిలోని నగల బరణి తెఱచి, పిల్లవాని పులిగోరు హారమును దీసి) దీనినిఁ జిత్తగింపుఁడు ప్రభూ,

కృష్ణ— (చూచి) ఇది కుఱ్ఱవాని హారమే. ఇందు వాని పేరు గూడఁ జెక్కఁబడియే యున్నది. ఇది నీ కెక్కడ దొరకినది?

ముర— వారి యింటనే.

కృష్ణ— అప్పాజి యింటనే?

ముర— చిత్తము.

కృష్ణ— ఆయనకు విరోధు లెవ్వరైన ఈ పని గావించి ఆయన యింటఁ బడవైచి రేమో!

మురు— నేనును అలాగే యనుకొంటిని. కాని, నేను వారి యింటికిఁ బోవుసరికే...

కృష్ణ—నీవు వారి యింటి కేల పోతివి?

మురు— ఘాతకుని జాడ నేమైనఁ గనుఁగొన్నా రేమో యని అప్పాజిగారి నడుగుటకై...

కృష్ణ— ఎప్పుడు పోతివి?

మురు— ఈ రాత్రియే

కృష్ణ— అడిగితివా?

మురు— లేదు ప్రభూ!

కృష్ణ— ఏల యడుగలేదు?

మురు— నేను వారి యింటి సమీపమునకుఁ బోవుసరికే, లోపల నేవో గుసగుసలు వినిపించుటచే 'ఏమిరా యీ గుసగుసలు' అని వెలుపలనే యుండి విని, వారి మాటలలో అబ్బాయిగారి పులిగోరుహారమును గూర్చిన ప్రస్తావము వచ్చినందున, వా రందఱు నిద్రించినవెనుక మెల్లఁగా నింటఁ జొచ్చి పరికింపఁగా నం దొక పెట్టెలో నీ బరణి కనిపించినది; తెఱచి చూతును గదా అబ్బాయిగారి హార మిందు దొరకినది. ఇంతలో వారికిఁ గొంచెము మెలఁకువ వచ్చుచున్న ట్లుండఁగా ఆలసించుటకు లేక యీ బరణియే తీసికొని వచ్చితిని; (అని, బరణిలోనుండి తిమ్మరుసు తోడాలు తీసి చూపును)

కృష్ణ— (చూచి) కుఱ్ఱవాని నామకరణమునాఁడు నేను అప్పాజికి బహూకరించిన తోడాలే యివి! అప్పాజి యింట నెవరెవరు మాటలాడుచుండిరి?

మురు— అప్పాజిగారు తమ తమ్మునితోను గుమారునితోను మాటాడుచుండిరి.

కృష్ణ— ఏమి మాటాడుచుండిరి?

మురు— తన చిరసంకల్ప మీనాఁటికి సిద్ధించిన దనియు.....

కృష్ణ— ఆఁ!

మురు— నేఁటితో రాజవంశమును నిర్మూలించితి ననియు......

కృష్ణ— ఆఁ! ఆఁ!

మురు— ప్రజానురక్తి తన పట్టున నుండుటచే నింకఁ దన కుమారుని నిరాటంకముగా ఆంధ్రసామ్రాజ్యపట్టభద్రునిఁ గావింతు ననియు—....

కృష్ణ— ఔరా! నే నుండఁగానే తన కుమారునకుఁ బట్టాభిషేకమును జేయఁ గలఁడుగా!

ముర— నేఁడో రేపో...ఆ యభ్యంతరమును గూడఁ దొలఁగించుటకే......వంక ల్పించుచున్నారు.

కృష్ణ— (అదరిపడి) ఏమీ నన్నుఁ గూడ హత్య గావించుటయే?

(తెరలోఁ గలకలము)

కృష్ణ— ఏ మా కలకలము?

భటుఁడు— (పరుగుపరుగున వచ్చి) ప్రభూ! అప్పాజిగారి యింట దొంగలు పడినా రఁట!

కృష్ణ— సరే పొమ్ము.

భటు— (నిష్క్రమించును)

ముర— ప్రభూ! ఆ దొంగలు మ ఱెవ్వరును గారు, వీఁడే. (అని, తన్నుఁ జూపించు కొనును)

కృష్ణ— ఔరా! అప్పాజి యెంత ద్రోహ మొనర్చినాఁడు! అతఁ డిట్లు కావించు నని స్వప్నమం దైనను అనుకొనలేదే! కాలసర్పమును బూలమాల యని భ్రమించి మోసపోతినే! ఎంత ఘోరము! ఎంత దారుణము!!

(అప్పాజి నుద్దేశించి)

అప్పాజీ! నీకు నే నేమి యపకారము గావించితిని? ముదిసి ముప్పున నున్న నీ కిట్టి ఘోరహత్య గావింపఁ జేతు లె ట్లాడెను? పై పెచ్చు మేకవన్నె పులి వై నన్నె ట్లూరడింప వచ్చితివి?

అప్పాజీ! ఛీ! నీ వింక అప్పాజివి గావు. ఓరీ ద్రోహీ! పుత్త్రఘాతకా! ఇట్లు నా వంశమును నిర్మూలించి, ఈ సామ్రాజ్య మంతయు నీ కుమారునకే కట్టఁబెట్ట నెంచితివిగా! (పరిక్రమించి) అందులకే కాఁబోలు కొన్నాళ్ళనుండి నీ ముఖమున నేమో యాందోళనము పొడగట్టఁ జొచ్చినది! కాకున్నఁ గుమారుని పట్టాభిషేకమునకు నాఁ డట్లు అడ్డు చెప్పుదువా? ప్రజానురక్తి నీపట్టునఁ గల దని విఱ్ఱవీఁగుచున్నావుగా!

మురహరా! తత్క్షణమే పోయి.....

ముర— ప్రభూ ఆజ్ఞ!

కృష్ణ— (కొంచె మాఁగి, సవితర్కముగాఁ దనలో) ఆఁ! చిన్ననాఁటినుండి నన్నుఁ పెంచి పెద్దఁ జేసి మహోన్నతికిఁ దెచ్చెనే! క్రూరదండనమా? ప్రజానురక్తి బలిసెదమే! పోనీ. పిలిపించి విచారింతునా? విచారించి ఫలము! అంతటి మేధావి, కాదు కాదు, అంతటి మాయావి తన ద్రోహమును గప్పిపుచ్చు కొనఁ జాలఁడా? ఎంతటి మాయావి గాకున్న నాఁడు మా యన్న నా కనులు దీయించి చూపు మన్నపుడు నన్నుఁ దన యింట దాఁచి, మేఁక కన్నులు చూపి యాతని మోసగించునా? అతఁ డెంతటి కైనను జాలిన వాఁడే...నా కుమారుఁడే యిట్లయినపుడు నా కింకఁ బ్రజాభిప్రాయముతోఁ బని యేమి? మఱి, యింతటి రాజద్రోహమునకుఁ బాల్పడినవాఁ డెంతవాఁ డైన నేమి? శిక్షార్హుఁడే.

మురహరా! తత్క్షణమే పోయి, రక్షకభటాధికారి ఆదెప్పనాయకునితో మా యాజ్ఞగాఁ దెల్పుము—ఆ రాజద్రోహి తిమ్మరుసు నెదుటనే ఆతని కొడుకును దమ్మునిఁ జిత్రవధ గావించి, ఆవలఁ దిమ్మరుసు కనులు వెలికి, అన్నపానము లీయకుండఁ గారాగారమున బంధించి యుంచు మంటి మని. పొమ్ము! తత్క్షణమే పొమ్ము!!

ముర— (కదల కుండును)

కృష్ణ— (కోపముతో) పో వేమి?

ముర— (భయవిచారములు నటించుచు) ప్రభూ! అప్పాజిగారిపట్లఁ దా మింత... దారుణకృత్యమును.........

కృష్ణ— (పట్టరాని కోపముతో) ఏమీ దారుణమా? ఆఱేండ్ల పసివానిని హత్య గావించుట దారుణము గా దేమి? అప్పాజి! అప్పాజిగాని మ ఱెవ్వఁడైనఁ గాని, పుత్త్రఘాతకుని రాజద్రోహిని సైరింపు మందువా? చాలు, నా మాట కెదురాడక పొమ్ము.

ముర— (కదల కుండును)

కృష్ణ— (కోపముతో) కదల వేమి?

ముర— ఆదెప్పనాయకుఁడు నా మాట పాటించునా ప్రభూ?

కృష్ణ— (ఆలోచించి) అవును నిజమే. జాబె వ్రాసి యిచ్చెదను. (జాబు వ్రాసి యిచ్చుచు) ఇదే మా యాజ్ఞను తత్క్షణమే నెఱవేర్పవలె ననియు, లేకున్న శిరశ్ఛేదముఁ గావింతుఁ ననియు జెప్పుము. పో! తత్క్షణమే పో!!

ముర— (భయము నటించుచు) చిత్తము.

కృష్ణ— (కోపముతో నిష్క్రమించును)

ముద— (సంతోషముతోఁ దనలో) బలే! నేఁటికి ఫలించినది నా ప్రయత్నము, నా మిత్రుని మనోరథము! ఇదిగో యీ యాజ్ఞాపత్రమే తిమ్మరుసుమంత్రివంశ విధ్వంసనకుఠారము!

ఇదే ఆదెప్పనాయకునకు లేఖ నందిచ్చుట! వెంటనే యిటనుండి యుద్ధా యించుట! మఱునాఁడే రాయలపై దండయాత్రాసన్నాహము! బలే బలే!! (నిష్క్రమించును)

---

23 వ. రంగము — కారాగారము

[తిమ్మరుసు, కనులు తీయఁబడి తీవ్రబాధతోఁ దపించుచుండును]

తిమ్మ— అబ్బా బాధ!...నరకబాధ!! ఈ బాధయేమ యెవ్వరి మూలమున నేని కలిగియుండిన నింత విచారమే లేకుండెడిది గదా! ఎవ్వని శ్రేయోభివృద్ధికై నాజీవితసర్వస్వమును ధారవోసితినో ఆతనివలననే కలిగినదే! అబ్బా!

తే. మోహమునఁ, గూలిపోనున్న మొలకఁ దెచ్చి
పదిలముగఁ బెంచి, తగిన దోహద మొసంగ
అది మహావృక్ష మై నేఁటి కక్కటకట!
విఱుచుకొని మీఁదఁ బడె విధిప్రేరణమున!

ఆహా ఎంతటి కానికాలము సంభవించినది! వీరాధివీరులగు వైరిరాజు లను సైతము నా ప్రజ్ఞాబలముచే వశ్యులఁ గావించుకొని, నేఁటివఱకు నేనే రాజాధిరాజుగా రాజ్యచక్ర మంతయు నడపుచు, ఎల్లవారిచే మన్నన లందిన నాకు, ఈ వార్ధకదశలో ఎట్టి దుస్థితి పట్టినది!

అబ్బా! దేహ మాపాదమస్తకము పెనుమంటలతో మండిపోవుచున్నదే కాని యీ పాడుప్రాణము లింకను ఈ బొందిని వీడిపోకున్నవే! విలపించుట కేనియు శక్తి లేకున్నది...అయ్యో! ఏమి నా వెఱ్ఱి! నే నిపుడు దేని కని విలపింతును!

మ. అకటా! నా కులవర్ధనుండు విమలస్వాంతుండు ప్రక్కై కవు
త్రకుఁ జిక్కంగని ఘోరదుర్మరణ మందన్ గాంచి దుఃఖింతునా!
అకలంకుండగు పుత్రుఁ డిట్లు నిహతుం డౌటన్ విచారింతునా!!
ఇఁక నిట్టీ దురవస్థపాలయిన నాకే నేను శోకింతునా!!!

కామానాయకుఁడు— (దుఃఖముతోఁ బరుగుపరుగునఁ బ్రవేశించి) అయ్యో, తండ్రీ! మీ కెట్టి దురవస్థ పట్టిల్లినది! (తిమ్మరుసు మోమువంకఁ జూచి) హా దుర్భరము! దుర్భరము!!

తిమ్మ— (ఆలకించి) ఎవ రక్కడ? కామానాయకుఁడా? విచారింపకుము నాయనా?

కామా— (దుఃఖముతో)

శా. హా తండ్రీ! జగ దేకపూజ్యుఁడవు, నీకా యిట్టి ఘోరంబుఁ జే
సేతన్ లేఁడు ఘటించుటల్? కడకు నిస్సీ! యంధుఁడై పోయెనే?
చైతన్యంబు నశించెనే తనకు? ఏ జాల్ముండో వంచింప వి
ఖ్యాతంబౌ భవదీయపూర్వచరితం బాపాటి పాటింపఁడే!

తిమ్మ— నా పురాకృతకర్మఫల మిట్లుండ రాజు నేందులకు దూషించెదవు?

కామా— ఏమీ మీ కర్మఫలమా యిది తండ్రీ? అక్కటా! పామునకుఁ బాలోసి పెంచిన ట్లాయెఁ గదా మీ రా దుర్మదాంధున కొనర్చిన మే లంతయు!

తిమ్మ— నీ వైనను రాజనాగ్రహమునకుఁ బాత్రుఁడవు గాక సుఖముగా బ్రతుకుము నాయనా!

కామా— అయ్యో తండ్రీ! మీకే యింత ఘటిల్లినపు డింక నా ప్రాణములకా యాసించువాఁడను?

తిమ్మ— (ఆత్రముతో) అటు లయిన నీ యుద్యమ మేమి?

కామా— ఏ మున్నది? ప్రతీకారము, ప్రాణత్యాగము.

తిమ్మ— (ఆత్రముతో) ఆఁ ఆఁ! నామీఁది గౌరవము నిన్ను ఉన్మత్తునిఁగాఁ జేయు చున్నదే కామానాయకా! వలదు, నీ కీ సాహసము వలదు.

కామా— సాహసమునకు సాహసమే ప్రతీకారము.

తిమ్మ— కాదు. ప్రతీకారమువలనఁ బగ పెరుఁగునే కాని తఱుఁగదు. అది గాక, రాజద్రోహమే పాప మైనపుడు రాజహత్య మహాపాతక మని వేఱె చెప్పవల యునా? అందును విశేషించి రాయల నెదలనా నీ కిట్టి దుస్సంకల్పము?

కామా— రాయలైన నేమి? మఱెవ్వఁడైన నేమి గుణహీనుఁ డైనచో?

తిమ్మ— రాయలు గుణహీనుఁడు కాఁడు, కానేరఁడు. కృష్ణుని బాల్యాది యతని యోగ్యత నాకుఁ దెలియును. నీ వెట్లు తెలియఁ గలవు? అతఁడు సాక్షాద్విష్ణ్వంశ సంభూతుఁడు.

కామా— (ఆశ్చర్యముతో) విష్ణ్వంశ!!

తిమ్మ— నిశ్చయముగా.

కామా— మఱి యేల యీ దారుణకృత్యములో?

తిమ్మ— ఇన్నిటికి మూలము అతని యమాయికతయే.

కామా— అమాయికుఁడా రాయలు?

తిమ్మ— నిస్సంశయముగా.

కామా— ఎట్లు?

తిమ్మ— అమాయికుఁడు కానిచో ఆ మాయావిని అంతిగా విశ్వసించునా? కుమారుని గోలుపోవునా? "ప్రమాదో ధీమతా మపి".

కామా— అయ్యో! కుంటిని అతనిపై మీ కెంతటి మమకారము తండ్రీ! పుత్రనిర్విశేషముగఁ బెంచి పెద్దఁ జేసిన మీ వాత్సల్యము అతని గురుద్రోహమును సైతము సైరింపఁ జేయుచున్నదే!......కాదు, సమర్థింపఁ జేయుచున్నదే!

తిమ్మ— దానికిని అతని యోగ్యతయే కారణము.

కామా— ధర్మాధర్మవిచారణదక్షత లేని జనునికి యోగ్యత యెక్కడిది తండ్రీ?

తిమ్మ— ధర్మనిర్ణాయకుఁడు దైవ మొక్కఁడే నాయనా!

కామా— (కోపముతో) దైవము! ధర్మము!! మీ రేమైన ననుఁడు. ఆ క్రూరాత్ముని......

తిమ్మ— ఆఁ! ఆఁ! కామానాయకా! నీకీ తొందరపాటు తగదు. రాయలను నిందించి నా మనస్సును మఱింత క్షోభింపఁ జేయకుము.

నిజముగా నీకు నాయెడల ఆదరమే కలదేని, రాయలకు నా నిర్ద్రోహిత్వమును నిరూపింపుము. అదియే నీవు నా కిప్పట్టునఁ జేయఁగల మహోపకారము. అప్పుడె నా యాత్మకు శాంతి.

శామా— ఆహా మీ క్షమాగుణసంపత్తి నే మందును? (మోకరించి) మీ దుర్భర కష్టములకు కోపోద్రేకమున ఏమేమో పదరి మీ మనస్సు నొవ్వఁ జేసితిని. క్షమింపుఁడు. ఇకపై మీ యాజ్ఞానుసారమే వర్తించెదను.

తిమ్మ— సుఖీ భవ!

శామా— (లేచి) ఆహా కాలవైపరీత్యము! ధర్మమునకు నేఁ డెట్టి దుస్థితి సంభవించినది!!

శా. ధర్మంబే జయ మొందు నంచు అల శాస్త్రాలెల్ల ఘోషించుగా!
తార్మా రయ్యె న దేమొ నేఁటి కకటా తత్సర్వమున్! గానిచో
దుర్మార్గుల్ జయ మొంద నేర్తు రె? మహాత్ముల్ దుర్గతిం గందురే?
ధర్మధ్వంసకుఁడౌ కలిప్రభున కే దైవంబు తోడ్పడ్డెనే!!

(నిష్క్రమించును)

తిమ్మ— అక్కటా! ఇన్ని కష్టము లనుభవించుటకే కాఁబోలు దైవము నా కింతటి పాపిష్ఠపుదీర్ఘాయు వొసంగినది! ఈ నిర్భాగ్యపుఁదిమ్మరుసు గతించినవెనుక ఇట్టి కష్టముల కింకఁ డా వెక్కడ దొరకునో!

కృష్ణరాయా! నాపై నీ కంత కోపమే కలిగిన నొక్కపోటుతో నన్నుఁ గడతేర్చియుండరాదా తండ్రీ! ఇంతటి గర్భశోకము ననుభవింపకపోదునే!

[ప్రవేశము — రాయలు]

కృష్ణ— (కసితో) పుత్త్రహత్య! రాజద్రోహము!! ప్రతిఫలము!!!

తిమ్మ— (వినుట నటించి) నమ్మితివా? నమ్మితివా వత్సా?

కృష్ణ— నమ్మియే యింత చెడితిని.

తిమ్మ— ఎవనిని నమ్మి?

కృష్ణ— నమ్మఁ గూడని వానిని నమ్మి.

తిమ్మ— ఎవ్వఁ డా నమ్మఁ గూడని వాఁడు?

కృష్ణ— ఎవ్వఁడో తెలియ దేమి? నీ యంతరాత్మ నడిగి కొనుము.

తిమ్మ— వత్సా! నాకుఁ గనులు దీయించితివే కాని, నిజముగా నీకుఁ గనులు లేవు, లేనేలేవు.

కృష్ణ— అవును లేవు. ఉన్నచో నిట్టి మాయాకూపమునఁ గూలుదునా? కుమారునిఁ గోలుపోవుదునా?

తిమ్మ— హుఁ! కాలము దీఱినవాఁడను, నేఁడు గాకున్న రేపైనను నేను బోవలసినవాఁడనే. కాని, వత్సా! ఒకందుకు సంతోషము. రాజసేవాఫల మెట్టిదని నీవు లోకమునకు నేఁ డొక శాశ్వతమైన గుణపాఠమును నేర్పినవాఁడవైతివి.

కృష్ణ— రాజద్రోహమునకు ఫల మనుము.

తిమ్మ— కానిమ్ము, ఇదే నీకు నా కడపటి సందేశము—మహానియుఁడు విద్యారణ్యులు నాఁడు నాటిన యాంధ్రసామ్రాజ్యాంకురమును భద్రముగాఁ బెంచి నీ చేతులలోఁ బెట్టితిని. ఇఁక దాని నెట్లు నిలువఁబెట్టుకొనెదవో చూచుకొనుము.

ఉ. చెల్లెను దీర్ఘకాల మిటూ, సేవ యొనర్చితి నోపినట్లు నా
తల్లికిఁ దెల్గుసీమకు, సదా మదిఁ గోరితి నీదు సేమమే,
కల్లయిపోయె నాదు బ్రతు కంతయు, నీకును నాకు నేఁటితోఁ
జెల్లె ఋణంబు, ఏ మనఁగఁ జెల్లును నిన్నిఁకఁ? గృష్ణరాణ్మణీ!

ఉ. ఏయఘ మే నెఱుంగ, నెటు లీల్గెనొ నాఁడు భవత్సుతుండు, నా
రాయణ! నాదుకంఠమునకా యది చుట్టుట? ఏమనందు నిన్?
శ్రీయును నాయువుం గలిగి సేమముగా నిల యేలికొమ్ము వ
త్సా! యిదె యేఁగుచుంటి నల నాకముఁ జేరఁగఁ గృష్ణరాణ్మణీ!

కృష్ణ— (కోపముతో) నాకము కాదు, నరకము.

తిమ్మ— మంచిది.

తే. నాకమున కేఁగువాఁడనో, నరకమునకె
పోవువాఁడనో, అయ్యది దైవ మెఱుఁగు;
నరక మంతయు నేఁడు నీ దొరతనాన
ననుభవించితిఁ గాదె! రాజాధిరాజ!

కృష్ణ— (కోపముతో) ఇంకను సమాధానాలు సందేశాలు! రాజద్రోహి!

తిమ్మ— కాదు, రాజద్రోహి కాఁడీ తిమ్మరుసు. ఏనాటికేని నా నిర్దోషిత్వము నీకు తెల్లమీ కాకపోదు, వత్సా! తెల్లమీ కాకపోదు.

కృష్ణ— నిర్దోషిత్వము! (వికటపు నవ్వుతో నిష్క్రమించును)

తిమ్మ— హా! పాపమా! ఇంత చేసి చేయునా? ఆ మాయావిని నమ్మి వంచితుఁ డైనాఁడు. ఈ వంశము నా సర్వస్వము!

సాక్షాత్ నేను దుఃఖింపను. పుత్రమిత్రాదులు సర్వస్వము నన్నైనను అంటగా విడువను. కాని, యీ తిమ్మరుసు చివరి కడకు శాశ్వత మగు దుర్భర నిందాపకీర్తిలోఁ బోవలసి వచ్చెనే యని కుందుచున్నాను.

అప్పా!......నా!!......మరణబాధ!!! హా పరమేశ్వరా!

తే. త్రికరణంబుల నిన్నె యర్చింతునేని
ఈ భవంబున ఏపాప మెఱుఁగనేని
కల్ల నిజమును జేనికిన్ వెల్లడించి
ధన్యుఁ జేయవె నన్ను సత్యస్వరూప!

దయామయా! ఇదే నీ భక్తుని కడసారి వందనము. నారాయణ! నారాయణ!! నా...రా...యణ!!

(కూలిపోవును)

[తెర పడును]

---

24 వ. రంగము — రాయల శయనమందిరము

[రాయలు శయ్యపై నిద్రించియుండును]

కృష్ణ— (నిద్రలోఁ గలవరించుచు) ఊఁ ఊఁ ఊ అ...ప్పా...జీ...అ...ప్పా...జీ ఊఁ ఊఁ ఊఁ (అని యులికిపడుచుండును)

అన్న— (ఆత్రముతోఁ బ్రవేశించి, రాయలను పట్టి) నాథా! ఏ మిట్లు ఉలికిపడు చున్నారు!

కృష్ణ— (మెల్లఁగాఁ గన్నులు తెఱచి, నలువైపులు చూచుచు) అ...ప్పా...జీ... ఏ...రో...జీ!

అన్న— అయ్యో! ఏటికీ కలవరపాటు? ఏమైనఁ గల గన్నారా నాథా!

కృష్ణ— అవును...కలయే...కాదు...కల గాదు. ఇప్పుడే అప్పాజీ వికటాకారముతో నా కగపడి తాను నిర్దోషి ననియు, నేను దనకు మహాద్రోహ మొనర్చితి ననియు, ఏమేమో......అబ్బా...దేవీ! నన్నుఁ బట్టుకొనుము. నా కేమో అయోమయముగా నున్నది.

అన్న— అప్పాజిగారిపట్ల నిజముగా మీరు చాల తొందరపడినారు నాథా! అందుకే మన కిట్లు......

(తెరలో బిచ్చగాని పాట)

(12) గేయము

కృష్ణ— (ఆలకించి, కలవరపాటుతో) ఈ యర్ధరాత్రమున నీ బిచ్చగాఁ డెక్కడ నుండి వచ్చెనో!

అన్న— ఇది యర్ధరాత్రము గాదు నాథా! తెల్లవాఱుచున్నది.

కృష్ణ— ఏమో నా కేమియుఁ దెలియుట లేదు. అంతయు నంధకారమయముగా నున్నది. వ్యాకులపడుచున్న నా మనస్సును మఱింత వ్యాకులపఱచినాఁడే యీ బిచ్చగాఁడు!

(తెరలో)

చేఁటికిఁ బట్టువడితివిరా ద్రోహీ! ఇం కెందుఁ బోఁగలవు?

కృష్ణ— (ఆలకించి) కామానాయకుని కంఠధ్వనివలె నున్నదే! ఎవనిపై వాని కంత యాగ్రహము?

కామానాయకుఁడు—(మురహారునిఁ ద్రాళ్ళతో బంధించి తెచ్చి) హా మహారాజా! ఈ మాయావిని నమ్మి ఘోరనరకకూపమునఁ గూలితిరి గదా!

కృష్ణ— (నిర్వేదపడి) ఏ మిది కామానాయకా! మురహారు నేల బంధించితివి?

కామా— నేల బంధించితినా! మీ కొంప దీసిన పరమద్రోహి యని.

కృష్ణ— మురహారుఁడా?

కామా— ఈ విశ్వాసమే మి మ్మింతకుఁ దెచ్చినది.

కృష్ణ— ఏమీ, మురహారుఁడు ద్రోహియా?

కామా— ఇదిగో చదివికొనుఁడు రక్షకభటాధికారి ఆదెప్పనాయకుని యుత్తరము
(అని, రాయలకు జాబు నిచ్చును)

కృష్ణ— (జాబు విప్పి యిట్లు చదువును)

"శ్రీశ్రీశ్రీ కృష్ణదేవరాయసార్వభౌములకు రక్షకభటాధికారి ఆదెప్ప నాయకుఁడు నమస్కారపూర్వకముగాఁ గావించుకొను విజ్ఞప్తి.

మహారాజా!

తమయొద్ద నిన్నాళ్ళు పరమాప్తుఁడుగా మెలఁగుచున్న యీ మురహారుఁడు నేఁటి యర్ధరాత్రమున నగరమునుండి పరారి యగుచుండఁగా నాచేఁ బట్టుపడినాఁడు. ఈతని వైఖరిఁ బరికింపఁగా మన శత్రుకోటిలోనివాఁడుగాఁ గన్పట్టుటచే నిర్బంధించి యడుగఁగాఁ దన గుట్టు బయలపడు నని పరస్పర భేదముగాఁ దెలుపుటచే నా యనుమానము స్థిరపడినందున బంధించి, మన కామానాయకునితో దేవరయొద్దకుఁ బంపుచున్నాను. దేవర విచారించి కర్తవ్యమును దెలియఁ జేయుదురు గాక యని వేఁడుచున్నాను,

ఇట్లు తమ విధేయుఁడు,
ఆదెప్పనాయకుఁడు."

కృష్ణ— (మురహారునితో) ఓరీ! నీ వెవ్వఁడవు?

ముర— ప్రభూ! ఏటికి ట్లడిగెదరు? తమ భృత్యుఁడ నగు మురహారుఁడను గదా!

కామా— (వికటపునవ్వుతో) మురహారుఁడు! ప్రాణహారుఁడు కాఁ డేమి?

కృష్ణ— నీవు పరారి యగుటకుఁ గారణ మేమి?

ముర— (మిన్నకుండును)

కృష్ణ— (కోపములో) పలుక వేమి?

కామా— (మురహారునితో) ఈ వస్త్రము లెవ్వరివో తెలియునా నీకు? (అని, రక్తసిక్తము లగు మురహారుని వస్త్రములఁ జూపును)

కృష్ణ— (చూచి, ఆశ్చర్యముతో) జలగండమునుండి కుమారుని రక్షించిననాఁడు మెచ్చి నే నీతని కొసంగిన వస్త్రములే యివి! ఇట్లు రక్తసిక్తము లై యున్న వేమి?

కామా— హత్యానమయమున బిడ్డరక్తము చింది పడుటచే.

ఇవి నీ కెక్కడ దొరకినవి కామానాయకా?

కామా— ఈ మురహారి యీ రాత్రి తొలుదొలుత గజపతులకు అనుమానము గలిగి, యాతని కడి తాళము వలనఁ గొట్టి లోపలఁ బ్రవేశించి చూతును గదా తెలుగుమగాల మఱుఁగుగా నిచి దాఁగి యుండిన శిసమీ.

కృష్ణ— (మురహారునితో) ఏరీ! దీని కేమందువు ?

మురా— (తనలో) ఇంక నే నేమి చెప్పినను ప్రయోజనము లేదు. నాకీ, నా మిత్రుని సంకల్పమును గొనసాగించితిని. అదే చాలు. మిత్రకార్యమునకై ప్రాణము లొసగుచున్నాను. ఇదియు మేలే. కావున ధైర్యము వహించెదను (ప్రకాశముగా) ప్రభూ! నన్నేమైన చేయవచ్చును! మీ పుత్రిక మూర్ఛ గావించినదియు, అప్పాజీగారిపై ఆ నింద గల్గించినదియు నేనే.

అన్న— అక్కటకటా! ఎంత దారుణము !!

కృష్ణ—(కోపముతో) ఒరీ ద్రోహీ! నిన్ను నమ్మి యెంతటి ముప్పు తెచ్చుకొంటినిరా!

కామా— ఈ మురహారి యిందుండుట నాకీరోజే తెలిసిన వలన అప్పాజీగారికి అపకీర్తి తొలగినదియున్నది.

కృష్ణ— అప్పాజీ యెడల నిరపరాధికి శిక్షించిన పాపము! అయ్యో! ఎంత మూఢుడనైతిని!

(మురహారునితో) ఓరీ ద్రోహీ! ఈ దారుణ కృత్యమువలన నీకుఁ గలిగిన ప్రయోజన మేమిరా ?

మురా— నా మిత్త్రుని సంకల్పము.........(నోరు కఱచుకొనును)

కృష్ణ— (కోపముతో) ఎవఁడురా నీ మిత్త్రుఁడు ?

మురా— (ఊరకుండును)

కృష్ణ— (కోపముతో) చెప్ప వేమి ?

మురా— (ఊరకుండును)

కృష్ణ— (పట్టరాని కోపముతో) ఓరీ చెప్పెదవా లేదా ? (అని మీఁది కుఱుకుచు) ఎవ్వఁడా మిత్త్రుఁడు ?

మురా— వీరభద్రగజపతి.

అన్న— అయ్యో అన్నయ్యా! ఎంత దురంతమున కొడిగట్టితివి !

కృష్ణ— (అదరిపడి) ఏమీ వీరభద్రుఁడా ? ఎవఁడురా అక్కడ ?

భటుడు— (ప్రవేశించి, నమస్కరించి) ప్రభూ! ఆజ్ఞ!

కృష్ణ— ఓరీ! యీ పాపాత్మునికి నేత్రవధ గావించి, కాకులకు గ్రద్దలకును వేయుమంటి మని మా యాజ్ఞగా అదెప్పనాయకునకుఁ దెల్పుము, పొమ్ము!

భటు— చిత్తము (మురహరునిఁ దీసికొని పోవును)

కృష్ణ— (విచారముతో లేచి) అప్పాజీ! అప్పాజీ!! (అనుచుఁ బోవును; వెనువెంట అన్నపూర్ణ కామానాయకుఁడును బోవుదురు)

[తెర పడును]

---

25 వ. రంగము — కారాగారము

[తిమ్మరుసు మృతుఁడై పడియుండును]

[ప్రవేశము—రాయలు, అన్నపూర్ణ, కామానాయకుఁడు]

కృష్ణ— అప్పాజీ! అప్పాజీ!! ప్రాణాలతో నున్నావా తండ్రీ! (తిమ్మరుసు దేహముఁ దడవి చూచి) అయ్యో! ఇంకెక్కడి అప్పాజీ! (తిమ్మరుసుపైఁ బడి మూర్ఛిల్లును.)

అన్న— కామానాయకా! నీరు నీరు!

కామా— (నీరు తెచ్చి యిచ్చును)

అన్న— (నీరు చల్లి, సేద దేర్చుచుండును)

కామా— మహారాజున కేమి యాపద వాటిల్లునో కదా!

అన్న— (నిట్టూర్చి) అయ్యో! ఇంతకన్ననా?

కృష్ణ— (మూర్ఛఁ దేరి) అప్పాజీ! నీకు నే నెంతటి ద్రోహ మొనర్చితిని! చిన్ననాఁటినుండి కన్నపుత్త్రునికన్న నెక్కుడు ప్రేమతోఁ బెంచి పెద్దఁ జేసి న న్నింతటి మహోన్నతదశకుఁ దెచ్చిన నీపైఁ గడకు నా కెట్టి యనుమాన పిశాచ మావేశించినది తండ్రీ!

శా. మాత్సర్యంబున నా కనుల్ పెఱికి చంపం జూడ మా యన్న-
నన్

వాత్సల్యంబున గాచి ప్రోచితి వహో! నాపాలి దైవంబ వై;
ఔత్సుక్యంబున నీ కనుల్ పెఱికి నేనో నిన్నుఁ జంపించి నేఁ
గుత్సాహించితిఁ గాదె; నా మనసు మ్రానో! రాయియో!!
వజ్రమో!!!

అక్కటా! పసివాని మరణమునకే నే నింతగా దుఃఖపడుచుంటినే, [illegible] శెట్టింత కుమారుఁడు సుగుణరాశి నీ పుత్రికుఁడును, [illegible] నీ తమ్ముఁడు నీ కంటిముందు అట్లు చిత్రవధ గావింపఁబడుచుండ [illegible] నెంతగా వలవించితివో! ఈ నీ ఘోరదుర్మరణమునకై యెంత తపించితివో! [illegible] సాక్షివి [illegible]! కొంచెమైనా [illegible] ఏమి నా యవివేకము! నన్ను నీ వెన్నఁడైనను [illegible] తండ్రి! నన్నెన్నఁడైనను [illegible]?

కృష్ణరాయా! నీ గౌరవ మంతయు నే మంట మడిసెను? నీ వివేక మంతయు నే యేటఁ గలిసెను? భవిష్యచ్చరిత్రలో ఈ విషాదగాథ అప్పాజీ రక్తమున వ్రాయఁబడి నీ కింక శాశ్వతమైన కళంకము నాపాదింపకపోవునా?

ఉ. పూతచరిత్రు సర్వజనపూజితు భూసురు రాజనీతివి
ఖ్యాతునిఁ బ్రాణదాతను మహాత్ముని నీ హితకాము వృద్ధుఁ జే
సేతను నిట్లు చిత్రవధ సేయఁగ నోపితె! కృష్ణరాణ్మహా
పాతక! దైవ మింక నినుఁ బట్టి పలార్పక యూరకుండునే?

పుట్టిననాఁటం గోలె నీకు సర్వవిధముల వజ్రకవచమై, మూలశక్తియై, శ్రీరామరక్షయై, కాపాడి, జగద్విఖ్యాతిఁ జేకూర్చిన దైవసముఁ డగు అప్పాజీకా నీ వింతటి ద్రోహ మొనర్చుట! కృతఘ్నుఁడా! ఆ మహానీయుని యప్రతిమానప్రతిభావిశేషంబునం గాకున్న నీ జీవితమున స్వయముగా నీవు సాధించిన ఘనకార్య మొక్క టేనియుఁ గలదే?

సీ. గర్భశాత్రవు లైన కటకసుల్తానుల
నేవురన్ నీవె నిర్జించినావొ?
మాయలం బన్ని నిన్ మాయింప దొరకొన్న
యుత్కళేశుని నీవె యోర్చినావొ?

పరరాజులను జెక్కి పరితపించిన నీచు
తెనుఁగుతల్లిని నీవె తేర్చినావొ ?
ఆసేతువింధ్యాచలావనీతల మెల్ల
ఈలీల నీ శక్తి నేలినావొ ?

తే. ఇన్నిటికి మూలశక్తి నీ కెవ్వఁ డట్టి
పూజ్యు నప్పాజి నేఁడు చంపుటయె దక్క
ఇన్నిరో ! స్వయముగ మహోత్కృష్టకార్య
మే మొనర్చితి వేనాఁడు ? కృష్ణరాయ !

విద్యానగరసామ్రాజ్యాధీశ్వరులలో నీయట్టి ఘోరరాక్షసుఁ డెవ్వఁ డేనియు జన్మించెనే ? నీ దారుణ సాహసస్వభావమే కదా ఈనాఁ డిట్లు ప్రళయకాలాభీలమృత్యుదేవతాకరాళతాండవమునకుఁ గారణ మైనది ! ఛీ ! న్యాయాన్యాయవిచారణదక్షులు గాని నీవంటి రాజు లుండిన నేమి ? మండిన నేమి ?

సీ. నీ సాహసమె కదా ! నిరుఁ గళింగరణానఁ
బగఱ వంచనకుఁ బాల్పఱచె నాఁడు,
నీ సాహసమె కదా ! నిరపరాధను నీదు
నిల్లాలిఁ జంపఁ బ్రేరించె నాఁడు,
నీ సాహసమె కదా ! నీచాత్ముఁ దరిఁ జేర్చి
నీ సుతున్ గోల్పోవఁ జేసె నేఁడు,
నీ సాహసమె కదా ! నీపాలిదైవమా
అప్పాజికే తెచ్చె ముప్పు నేఁడు,

తే. నాఁడు నేఁడును ఒక్కచందాన వెలిఁగి
కొసకు నీ సాహసంబె నీ కొంపఁ దీసె ;
నిజము కల్లయు నరయఁగా నేర వైతి
యెంతటి యపాత్రుఁడ వయూరె ! కృష్ణరాయ !!

ఈ కారాగారమున అంతటి దుర్భరావస్థలో నుండియుఁ, జాడ నుర్క హించి వచ్చి కాటులు వ్రేలిన యీ ప్రాకారశిరాతున్ పుత్రవాత్సల్యముతో నీ వొసంగిన సందేశమును దలంచుకొన్నఁ, దండ్రి! నా మేన నిప్పుడు వెను మంట లెగయుచున్నది! (నిట్టూర్చి) ఆహా! రాజ్యమదాంధున కెంతటి దుర్గతిని తెచ్చినది!

శా. రాజ్యప్రాజ్యమదాంధకారమున నేత్రా లుండియున్ గ్రుడ్డినై
త్యాజ్యున్ ద్రోహిని పుత్రఘాతకుని నట్లెంతో ప్రశంసగా నమ్మి, యీ
పూజ్యున్ దైవసమున్ సపుత్రకముగాఁ బోకార్చి యీరీతి హా!
రాజ్యాంతే నరకం ధ్రువ మ్మనుట తార్కాణించినాఁడన్ గదా!

అన్న — నాథా! ఊరడిల్లుఁడు.

కామా — మహారాజా! మించినవెనుక వగచి యేమి ఫలము?

కృష్ణ — (తిమ్మరుసు మోమును పరికించి) అక్కటా! బ్రహ్మతేజోవిరాజితంబైన నీ ముఖారవిందము నామూలమున నేఁ డెంత వికారాకారమును దాల్చినది తండ్రీ!

శా. ఒప్పుం దప్పు నెఱుంగఁ జెప్పి నను నెంతో ప్రేమఁ జూచు నీ
యప్పుం దీర్చుకొనంగ లేనయితి, బ్రహ్మఘ్నుండ, నీ కొంపకే
నిప్పంటించితి, నెట్లు సైఁచితివొ తండ్రీ! ద్రోహి నైపోతి. హా
అప్పాజీ! యిఁక నా యఘంబునకుఁ బ్రాయశ్చిత్తమే లేదు గా!

అప్పాజీ! నీవు లేని యీ సామ్రాజ్యము నా కేల? ఈ జీవితము నా కేల? ఇదే నీ వెనువెంటనే వచ్చి, నీ పాదములపైఁ బడి క్షమాభిక్ష వేఁడికొనెదఁ గాక!

(కత్తి దూసి) ఓ కృపాణమా!

తే. వైరివీరుల రక్త మింపారఁ గ్రోలి
చాటితివి గాదె యాంధ్ర తేజంబు దిశల!

సద్గురుద్రోహీ కృష్ణరాట్సార్వభౌము
కింకరత్వంబుఁ జెపి చూచి ఘనతఁ గనుము!

(పొడుచుకొనఁ బోవును)

అన్న— (పట్టుకొని) ఆఁ ఆఁ నాథా! ఎక్కడి ఘోరము! ఇంతవఱ కయిన హత్యలు చాలక యిపు డీ యాత్మహత్య యొకటియా?

కామా— మహారాజా! ఆత్మహత్య మహాపాతకము గదా!

కృష్ణ— అట్టి మహాపాతకికిఁ గూడఁ బాతక మంటునా కామానాయకా? దేవీ! అప్పాజీనిఁ బాసి యింక క్షణ మైనను బ్రతుకఁ జాలను. ఈ యనఘుఁడు—

సీ. చిననాఁడె సవతితల్లి విషముఁ బెట్టఁ దలంపఁ
గన్నపుత్త్రునిఁబోలెఁ గాచినాఁడు,
మా యన్న నా కనుల్ దీయింప గోరఁగొన్నఁ
దన యింట దాఁచి నన్ మనిచినాఁడు,
ఆదరంబునఁ దానె యఖిలవిద్యలు నేర్పి
యభిషిక్తుఁ గావించి యేలరినాఁడు,
వీరాధివీరులౌ వైరిరాజుల నెల్ల
నాకు దాసులఁగా నొనర్చినాఁడు,

తే. సాదరంబుగ వత్స! వత్సా! యటంచుఁ
బ్రేమరస మొల్క నెపుడు నన్ బిలుచునట్టి
ఆప్తుఁ డప్పాజితో దివి కరుగ లేక
బ్రతికి యే మిఁక జీవచ్ఛవంబ నగుచు?

అన్న— అటు లైన నన్ను ముందు వధింపుఁడు. నాథా! నే నీ ఘోరవేదన సైరింపఁ జాలను.

కామా— అమ్మా! ఇదేమి వెఱ్ఱి! మీ రిరువురు ని ట్లయిన నింక నీ సామ్రాజ్యమును నెవరి కొప్పగింప నెంచితిరి?

కృష్ణ— ఇంకను సామ్రాజ్యమా?

తే. ఎవని నిరుపమబుద్ధివైభవముకలన
విజయనగరసామ్రాజ్యంబు విస్తరిల్లె
ఆ మహాభాగుఁ డప్పాజి నను స్తమింప
నస్తమింపదె నాఁదియు విధ్వస్త మగుచు

మరియు

తే. పరమపావనుఁ డైన అప్పాజి కింత
ద్రోహ మొనరించినట్టి యీ క్రూరమతికి
అక్కటా! ఒక్క సామ్రాజ్య మసఁగ నేల?
అంతరింపదె నేఁటితో అన్యాయంబె?

అన్న } (చెవులు మూసికొని) హరిహరీ! అమంగళము ప్రతిహత మగుఁ గాక!
కామా } అమంగళము ప్రతిహత మగుఁ గాక!!

కృష్ణ— ఈ మహాపాతకికి ఇంక మరణముకన్న వేఱు శిక్షయును లేదు. ఇంక నన్ను వారింపకుఁడు. (పాఱుచుకొనఁ బోవును)

అన్న— ఆఁ ఆఁ నాథా! (పట్టుకొని ఆఁపును)

కామా— ఆహా! వీరభద్రగజపతీ! మా కెంతటి ముప్పు దెచ్చిపెట్టితి వయ్యా!

కృష్ణ— (వీరభద్రు నుద్దేశించి, కోపముతో) ఓరోరి వీరభద్రహతకా! నిలు నిలు మెందుఁ బోఁగలవు? ఈ ముప్పున కంతకుఁడు గారకుఁడవగు నిన్ను ముందు నుగ్గాార్చి, అవలనే నా ప్రాణములఁ ద్యజించెదఁ గాక!

కామానాయకా! తత్క్షణమే సమరసన్నాహము గావింపు మని ఆదెప్ప నాయకునితో నా యాజ్ఞగాఁ దెలుపుము, పొమ్ము.

కామా— చిత్తము. (నిష్క్రమించును)

కృష్ణ— (తిమ్మరుసువైపు చూచి) అప్పాజీ!

మ. కలుషాత్ముండగు వీరభద్రహతకున్ ఖండించి, తద్రక్తధా
రల నీకున్ బితృతర్పణం-బొసఁగి, శీఘ్రుం బేను తండ్రీ! నినున్

నెలరేడున్ వచ్చెఁ, అంతేకాకను దివిన్ నాకై ప్రతీక్షింపుమా!
(కొంచె మాఁగి) అయ్యో విధి నా వెఱ్ఱి!
అల నాకంబునఁ గాలిడ న్నగునె కట్టా! యీ గురుద్రోహికిన్?

అన్న— నాథా! ఏటికి ట్లమంగళవాక్యము లాడెదరు? ఎంతసే పిట్లు వాపోవుట? ఈ మహాత్ముని యాత్మశాంతికై యేదేని యుపాయ మరయుదురు గాక, లెండు.

కృష్ణ— దేవి! నేను నడువలేకున్నాను. నన్నుఁ బట్టుకొని పొమ్ము.

అన్న— (లేవఁ దీయును)

కృష్ణ— (లేచి, అన్నపూర్ణతోఁ గూడి తిమ్మరుసు శవమునకు మున్మాఱు ప్రదక్షిణము సేయుచుఁ బాట పాడును)


(13) గేయము

(మున్మాఱు ప్రదక్షిణము చేసి, తిమ్మరుసు పాదములకు మ్రొక్కి, కన్నుల కద్దుకొని, శవమువంకఁ జూచుచు వెడలిపోవఁ బోయి, పోలేక మఱల వచ్చి, "అప్పాజీ!" అని తిమ్మరుసు శవముపైఁ బడును.)

[తెర పడును]

గద్యము

ఇది శ్రీశారదాప్రసాదాసాదితసరసకవితావైభవ దర్భాన్వయో
ద్భవ సుబ్బాంబాగంగాధరపుత్ర హరితసగోత్ర నాట్యకవితా
కళానిధిబిరుదాంచిత సుధీవిధేయ వేంకటకృష్ణమూర్తి
నామధేయ ప్రణీతంబైన విషాదతిమ్మరుసు
నాటకమున సర్వము సంపూర్ణము.
ఓమితి శివమ్
శ్రీరామ



అనుబంధము

(1) గేయము (పాట 1)

[" ఆజ్ హిమాలయ కీచోటీసే ఫిర్హమ్‌నే లలకారాహై " లోని ట్యూనువలె]

(2) గేయము (పాట 1)

[" ఆజ్ హిమాలయ " contd.]

[" గుజరా హూవా హై సంగత మారా జాన్ ఉస్‌కీ హిం మస్తానీ " లోని ట్యూనువలె]

(3) గేయము (పాట 9)

ఫీత్కార మొనరింతువా ! బెదర కిటు ।
ఫీత్కార మొనరింతువా ?
అల రాయుడే మహా । బలుఁ డించుఁ దెగువమై
వదరసాగితివె మా । యెదుట నిర్భీతిగా !
ఫీత్కార...... మొనరింతువా ?
జలధి ఘూర్ణిల్లఁగా । జగము లల్లాడఁగాఁ
జెలరేఁగి మిన్నుల్లఁ । జేల్చి చెండాడనా ?
ఫీత్కార...... మొనరింతువా ?
ఫీత్కార మొనరింతువా । బెదర కిటు
ఫీత్కార మొనరింతువా ?
ఫీత్కార ! ఫీత్కార !! ఫీత్కార !!!

(4) గేయము (పాట 12)

[" చల్ చల్ రె నౌజవాన్ " లోని ట్యూనువలె]

రాకుమారుఁడే ! రఘుకుమారుఁడే !
మూఁడు జగాలేలఁ జాలు మోహనాంగుఁడే !

సమ్మోహనాంగుఁడే! సమ్మోహనాంగుఁడే!!
ఆ కనుటీరూ ; అబ్జముఁ గేరూ
చెల్వైన నాపులూ ! వాలారు తూపులూ
ఏ తరుణీ యీాతనికై నోచినదో గా!
అహా! రాకుమారుఁడే.....నాంగుఁడే!!
నెమ్మేని సౌరంగా ! క్రొక్కారు మెఱుంగూ !
నెమ్మోము హాసమూ ! సమ్మోహనాస్త్రమూ !
ఏ తరుణీ యీాతనికై నోచినదో గా!
అహా! రాకుమారుఁడే.....నాంగుఁడే!!

(5) గేయము (పాట 15)

[" నగరీసూఖ జైల్ సియాసా కాలామేఘా పానీదే " లోని ట్యూనువలె]

మదిలో నీ కీ భీతి యేలా । మాటీ మాటీ కీలీలా ? మదిలో...।
నేఁడో రేపో రాయలు రాఁడా ? । నీదూ వాంఛా తీర్ప లేఁడా ?
సరసుఁడో విరసుఁడో సాక్ష్యం జేలా? । సందేహింపక రా బాలా !
మదిలో.........కీలీలా !!

(6) గేయము (పాట 27)

[" ఆనంద మాయె నహో ఈ వేళా " లోని ట్యూనువలె]

నే ధన్య నైతినిగా ఈనాఁడూ । నే ధన్య నైతినిగా !
నే ధన్య నైతినిగా అహో అహో ఈనాఁడూ । నే ధన్య నైతినిగా !!
మనవిని నేలీ ప్రియుఁ డిటు నేఁడూ । నను గ్రహణించెనుగా ఈనాఁడూ
నే ధన్య నైతినిగా !

సూ:— ఈ నాటకమునందలి పాటలలోఁ గొన్ని యెడల హ్రస్వాక్షరములు దీర్ఘములుగాను, దీర్ఘాక్షరములు హ్రస్వములుగాను, వ్రాయఁబడినవి. అట్టివి గాయకుల సంగీతసౌకర్యార్థ మని తెలియునది.

ఇహామె యైనా పరమె యైనా। పతియె కాదె సతికీ
ప్రాణనాథునీ రాగసుధాకనా। పిచికలను దేలి ఈనాఁడూ
చే ధన్య.....నైతినిగా !!

(7) గేయము (పాట 31)

[" మహాకరహీ ఫులవారీ హామకీ " లోని ట్యూనువలె]

ప్రణయసుధా మయమేగా ప్రకృతీ। ప్రణయసుధా మయమేగా
ప్రణయమేగా జీవితాశా జీవితేశా! । ప్రణయసుధా మయమేగా!
ప్రణయజ్యోతీ వినా మకంబూ । గంధరహితసుమంబూ
ప్రణయంబే సం, జీవనంబూ । ప్రణయమె భవతరణంబూ.
ప్రణయపీచీ కోలికలలో । హంసి నయితీ నాహా!
ప్రణయసుధామయమేగా!
ప్రణయపూజకు నిడిరెదగా నా । హృదయసూనము నేఁడూ
పావనమగు నీ ప్రణయకుసుమమే । సదా శిరంబునఁ దాల్తూ
ప్రణయమహిమా తెలియఁ దరమా । ప్రణయమే పరమాత్మా
ప్రణయసుధా మయమేగా!

(8) గేయము పాట 44)

[" కబుతక నిరాళకీ అంధియారీ " లోని ట్యూనువలె]

మురహరు భజింపరా మూఢజీవా । మురహరు భజింపరా!
ముక్తికి వేఱే కలదా త్రోవ । మోసపడకురా జీవా!
మాయలోఁ బడి కూలిపోకురా । మయికము పోవిడు మోరీ!
ఇంటిదొంగనూ గెంటఁగ లేవా? వెంటనే యుఁక జీవా!
కలరూపంబును కానఁ గలవా । కన్ను దెఱవక జీవా!

పదరా! పదరా!! పదరా!!! ప్రమాద పరారా ।
ఇంకేని మేల్కొను జీవా!
ముక్తికి వేళె కలదా త్రోవా । మోసపడకురా జీవా!
మురహరు......భజింపరా!

(9) గేయము (పాఠట 46)

["[illegible]" లోని ట్యూనువలె]

మారాకారా రారా. నా సుకుమారా । రారా. నా సుకుమారా
ముద్దీరా!
రార బాబూ బొజ్జనిండా । పాలు పోసెదరా । మారాకారా...॥
రా కుమారా ఆడుకోరా । రార బాబూ రా! రార బాబూ రా!
కన్నతండ్రీ నిన్నుఁ గాంచి । మిన్ను ముట్టేరా । మిన్ను ముట్టేరా
నిన్నుఁ జూచీ చందమామా । కన్ను గుట్టేరా!
రా కుమారా ఆడుకోరా । రార బాబూ రా । రార బాబూ రా!
నిన్నుఁ జూచీ చందమామా । కన్ను గుట్టేరా! మారాకారా...॥

(10) గేయము (పాఠట 48)

["సా పనికి నజారా [illegible]" లోని ట్యూనువలె]

నా తనయ యిదే నేడూ । అహా అహా । నా తనయ యిదే నేడూ
శుభదిన మో రంగా! బళి బళిరా! శుభదిన మో రంగా!
నీ పట్టాభిషేకంబా! నా తనయ యిదే నేడూ
వేడుక మీఱఁగ నేఁడే । చూతును గనులారా
బళి బళి బళిరా । చూతును కనులారా
నీ పట్టాభిషేకంబూ । నా తనయ......నేడూ

కడు ధన్యనుగా తనయా! కోరిక లీడేఱె। బళి బళిరా కోరిక లీడేఱె।
బ్రహ్మానంద మాయెనుగా! నా తనయ యిదే నేఁడూ।
బ్రహ్మానంద మాయెనుగా!

(11) గేయము (పారట 51)

["ప్రేమే హై జీవనజ్యోతి కాజానే కోలుమై సర..." లోని ట్యూన్ననుసరించి]

హా విధీ! నా జీవనజ్యోతీ। త్రుటిలో రూపుమాపితివా!
హా విధీ...జ్యోతీ!
హా కుమారా! మారసుధాకర। సుకుమారా! గుణధీరా!
దారుణగాథా మరంతబాధా। నే నెటూ భరియింతూ?
హా సుతా! హా సుతా! యింక। నీ నగుమోమును
ఏటూ మఱతురా?
ఆశ నిరాశా, హా పరమేశా। ఏగతి సైతునో!
ఏగతి సైతునో!

(12) గేయము (పారట 65)

మూఢజీవా కానవా। కానవా కలరూపునూ
వినఁ జాలవా హితబోధలా। మనఁ జాలవా కడు హాయిగా
మూఢజీవా...కలరూపునూ॥
క్రిందు మీఁదూ కానలేకా। బొందలోఁ బడ నేలరా?
ఇంటిదొంగను గెంటలేకా। మంటిపాలగు టేలరా?
మూఢజీవా...కలరూపునూ॥
కానివారినిఁ జేరఁ దీసీ। తనవారినిఁ ద్రోతువా?

నీ వొనర్చిన కర్మఫలమూ : నిన్ను వెంటాడింపదే?
మూఢజీవా...కలరూపునూ ॥

(13) గేయము (పాట 74)

["గుజరగయా బజమానా కైసా కైసా" లోని ట్యూనువలె]

ఎది మఱి నా, కిఁక త్రోవా?. దేవా, దేవా!
ఎదీ గతీ యిఁక, నాకు జగతీ।
ఎది మఱి నా కిఁక త్రోవా? దేవా దేవా!
ఏగతి సైఁతూ? ఏమి గతియో।
ఇహపరముల కిటు వెలి యైతే
నిను నెడఁబాసీ నిలువఁ గలనా?
అప్పాజీ! ఆప్తమూర్తీ! దేవా దేవా!
వి స్తేజమ్మె నితాంతభరమై।
ఏలా మేలా యిఁక బ్రతుకూ?
శ్రేయోనిధానా! శ్రేయోనిధాన! భరింపఁ దరమా
మది నీ విషాదగాథా? దేవా దేవా!
దయాంబురాశీ! దయాంబురాశీ! నా ద్రోహంబూ
ఏవిధానా సైరింతో!
ముగిసెనుగా నా జీవితగాథా! తండ్రీ తండ్రీ!
నీతోనే యీనాఁ డీలీలా। దేవా దేవా!



ప్రభాత ప్రెస్ - పోష్టు బాక్సు నెం. 25 - ముంగమ్మూరువారి గీథి, నెల్లూరు.

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
5	27	హా రిగువురు	హా రిసుపుసు
12	28	మనుజక్కెరి	మనుఁజక్కెంరి
24	5	పాత్రుల్	పాత్త్రుల్
24	10	శత్రు	శత్రు,
30	18	తిమ్మరువు	తిమ్మరుసు
33	21	శే నాంద	శే నానంద
34	4	అప్పాజిచే	అప్పాజిచే
44	3	ఆప్పాజి	అప్పాజి
44	16	ఊరక	ఊరక
54	6	పుత్ర	పుత్ర్రి
57	14	తృష్ణ	కృష్ణ
57	20	ట్లూరదింప	ట్లూ-ఉదింప
66	15	అదెప్పనాయకుఁడు	ఆదెప్పనాయకుఁడు